జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

కృష్ణ | బుధవారం 13 మే 2026 | సంపుటి : 01 | సంచిక : 109 | పేజీలు : 12 | వెల :3/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అమరావతిలో ఎమ్మెల్యే
# క్వార్టర్ల పూర్తి



- వారం రోజుల్లో వాటిని జీఏడీకి అప్పగిస్తాం
- తుది దశకు ఐఏఎస్ అధికారులు, మంత్రుల బంగళాలు
- అమరావతిలో రైతులకు 98 శాతం ప్లాట్ల కేటాయింపు పూర్తి
- మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

**అమరావతి**

అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్ల నిర్మాణం పూర్తయ్యాయని, వారం రోజుల్లో వాటిని జీఏడీకి అప్పగిస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజధానికి భూములిచ్చిన రైతులకు 98 శాతం ప్లాట్ల కేటాయించాం. ఇంకా కేవలం 674 మందికి మాత్రమే ప్లాట్ల కేటాయింపు చేయాల్సి ఉంది. కేటాయించిన ప్లాట్లలో 89 శాతం రిజిస్ట్రేషన్ కూడా పూర్తయిందని వెల్లడించారు.కోర్టు కేసులు,కుటుంబ వివాదాలు ఉన్న వారికి మాత్రమే ప్లాట్ల కేటాయింపు పెండింగ్ లో ఉందని స్పష్టత ఇచ్చారు. రాజకీయ కుట్రతోనే వైసీపీ రైతుల విషయంలో రాద్దాంతం చేస్తుందని ఆరోపించారు. రాజధానిలో ప్లాట్ల కేటాయింపులో పాలసీ ప్రకారం నిబంధనలకు అనుగుణంగానే ముందుకెళ్లాం. అమరావతిలో ట్రంక్ రోడ్లు,లే - మిగతా3లో



## ఆలస్యానికి చెక్..
# రవాణా శాఖ కొత్త ఒరవడి

**వాహనాల రిజిస్ట్రేషన్ 24 గంటల్లో పూర్తి**

**రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి**

**అమరావతి**

రాష్ట్రంలో కొత్త వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఇకపై 24 గంటల్లో పూర్తి చేసే విధంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒకప్రకటన విడుదల చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్త వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనవసర జాప్యాలు జరుగుతున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా వేలాది వాహనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇకపై డీలర్ తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసిన అనంతరం, ఫ్యాన్సీ నంబర్ కోరని వాహనాలకు సంబంధించిన దరఖాస్తులను రవాణాశాఖ అధికారులు 24 గంటల్లో పరిశీలించి ఆమోదించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా అధికారులు స్పందించని పక్షంలో, 24 గంటల - మిగతా3లో

## శబరిమల ఆచారాల్లో సంస్కరణ ఎ కావాలని ప్రజలు కోరితే- మేము అంగీకరిస్తాం

- శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళల పట్ల వివక్ష కేసులో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు
- ఈ సమస్యకు సామాజిక సంస్కరణలు అవసరమని ప్రజలందరూ ఏకతాటిపైకి వస్తే తాము అంగీకరిస్తామని వెల్లడి






## నీట్ పరీక్ష రద్దు

- సీబీఐ దర్యాప్తునకు ఆదేశం
- త్వరలోనే కొత్త తేదీలు ప్రకటిస్తామన్న ఎన్‌టీఏ
- మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్ష రద్దు చేయాలని ఎన్‌టీఏ నిర్ణయం
- చెల్లించిన ఫీజు రీఫండ్- సీబీఐ దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తామని వెల్లడి

## అసోం సీఎంగా హిమంత బిశ్వశర్మ ప్రమాణ స్వీకారం



- ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు
- అసోంలో వరుసగా మూడోసారి కొలువుదీరిన ఎన్‌డీఏ ప్రభుత్వం

2



## ప్రధాని అమృత్ కాలం దేశానికి విషంగా మారింది

- నీట్ రద్దుపై రాహుల్ గాంధీ ఫైర్
- నీట్ రద్దుతో 22 లక్షల మంది విద్యార్థుల కలలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన
- ప్రతిసారీ పేపర్ లీక్ మాఫియా శిక్ష లేకుండా తప్పించుకుంటోందన్న రాహుల్



## బలపరీక్ష వేళ- అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో సీఎం విజయ్ భేటీ

- విజయ్‌కు మద్దతు ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన షణ్ముగం
- బలపరీక్ష నేపథ్యంలో షణ్ముగం, విజయ్ భేటీకి ప్రాధాన్యం

## అత్యధిక మార్కులు సాధించిన
# బీసీ విద్యార్థులకు నగదు బహుమతి

**మెమోంటోలతో పాటు సత్కారం**

**2027లో మెరుగైన ఫలితాలే లక్ష్యం**

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా స్కూళ్ల బ్యాగ్‌ల పంపిణీ**




**అమరావతి**

బీసీ సంక్షేమ హాస్టళ్లలో చదువుతూ పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత నగదు బహుమతి పంపిణీ చేశారు. అదేవిధంగా మెమోంటోలతో పాటు వారిని సత్కరించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు బీసీ వర్గాలకు మాత్రమే కాకుండా సమాజానికే ఆదర్శం నిలిచారని కొనియాడారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎంజేపీ గురుకులాలు, బీసీ వసతి గహాల విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. - మిగతా3లో



## తెలుగు రాష్ట్రాలకు తాగునీటి విడుదల

- కేఆర్ఎంబీ నిర్ణయం
- ముగిసిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం
- తెలంగాణ, ఏపీ తాగునీటి అవసరాల మేరకు నీటి విడుదలకు నిర్ణయం
- శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకు కుదిరిన అంగీకారం

**హైదరాబాద్**

తెలంగాణ, ఏపీ తాగునీటి అవసరాల మేరకు నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకు కేఆర్ఎంబీ అంగీకారం తెలిపింది. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీలు, తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి - మిగతా3లో

# ముళ్లకంచెకు భయపడేది లేదు

- సరిహద్దుల్లో బంగాల్ బాబ్లవైర్‌పై స్పందించిన బంగ్లా
- సరిహద్దుల్లో కంచె నిర్మాణంపై బంగాల్ ప్రభుత్వం నిర్ణయం
- స్పందించిన బంగ్లాదేశ్
- సరిహద్దు భద్రత విషయంలో భారత్ మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని వ్యాఖ్య



# పరిశుభ్రత పచ్చదనం సుందరీకరణలో బాపట్లకు కొత్త రూపు

**కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాలతో**

**మున్సిపాలిటీలో వేగంగా అభివృద్ధి పనులు**

**బాపట్ల మే 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణాన్ని పరిశుభ్రమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. జిల్లా కలెక్టర్, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో పారిశుధ్యం, పచ్చదనం, సుందరీకరణ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ తెల్లవారుజామునే అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి కమిషనర్ జి. రఘునాథరెడ్డి ఫీల్డ్‌లోకి దిగుతూ పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రధాన రహదారులు, కాలనీలు, డ్రైనేజీలు, చెత్త తొలగింపు, మురుగు కాలువల శుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. బాపట్లను పర్యాటక, ఆహ్లాదకర పట్టణంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రోడ్ల వెంట మొక్కలు నాటడం, పార్కులను అభివృద్ధి చేయడం, కొత్త పచ్చదన ప్రాంతాలను ఏర్పాటు చేయడం వంటి పనులు చేపడుతున్నారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు కార్మికులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ మున్సిపల్ యంత్రాంగం పనిచేస్తోంది. ఇటీవల బాపట్లలో పలు పార్కుల అభివృద్ధి, రోడ్ల అందీకరణ, చెత్త సమస్య నియంత్రణ, డ్రైనేజీ శుభ్రత వంటి అంశాల్లో గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయని పట్టణ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం వేళల్లో పారి శుద్ధ్య పను లను ప్రత్యక్షంగా పర్య వేక్షిస్తూ సిబ్బందిని ప్రోత్స హిస్తున్న కమిషనర్ పనితీరుపై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. జిల్లా కలెక్టర్ సూచనలతో బాపట్లను అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిది ద్దేందుకు మున్సిపల్ శాఖ కృషి చేస్తోందని అధికారులు తెలిపారు. పట్టణ సౌందర్యవృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం పెంపు కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. బాపట్ల అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ శాఖ చేపడుతున్న చర్యలు పట్టణానికి కొత్త గుర్తింపును తీసుకువస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# కొత్తపేట ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న జనసేన పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు

**హనుమాన్ జయంతి సందర్భంగా**

గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు కొత్తపేట లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షున్ని ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి పూలమాలు వేసి ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు . ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకొని జీవితంలో ఎన్ని ఆటంకాలు , మనోధైర్యంతోనే ఏ కార్యక్రమమైనా సాధించగలరని హనుమంతుడు మనకు నిరూపించారు. ఆ స్వామి ఆశీస్సులతో , మనందరిలో ఆత్మవిశ్వాసం, అంకితభావం, పెరగాలని ప్రజలకు సేవ చేసే శక్తి మనందరికీ కలగాలని రామ భక్తుడైన హనుమంతుని ఆశీర్వాదం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం ఆలయంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోకొత్తపేట ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న జనసేన పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు. హనుమాన్ జయంతి సందర్భంగా. గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు కొత్తపేట లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షున్ని ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి పూలమాలు వేసి ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకొని జీవితంలో ఎన్ని ఆటంకాలు , మనోధైర్యంతోనే ఏ కార్యక్రమమైనా సాధించగలరని హనుమంతుడు మనకు నిరూపించారు. ఆ స్వామి ఆశీస్సులతో , మనందరిలో ఆత్మవిశ్వాసం, అంకితభావం, పెరగాలని ప్రజలకు సేవ చేసే శక్తి మనందరికీ కలగాలని రామ భక్తుడైన హనుమంతుని ఆశీర్వాదం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం ఆలయంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోకొత్తపేట ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న జనసేన పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు. హనుమాన్ జయంతి సందర్భంగా గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు కొత్తపేట లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షున్ని ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి పూలమాలు వేసి ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు . ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకొని జీవితంలో ఎన్ని ఆటంకాలు , మనోధైర్యంతోనే ఏ




కార్యక్రమమైనా సాధించగలరని హనుమంతుడు మనకు నిరూపించారు. ఆ స్వామి ఆశీస్సులతో , మనందరిలో ఆత్మవిశ్వాసం, అంకితభావం, పెరగాలని ప్రజలకు సేవ చేసే శక్తి మనందరికీ కలగాలని రామ భక్తుడైన హనుమంతుని ఆశీర్వాదం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం ఆలయంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోకొత్తపేట ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న జనసేన పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు. హనుమాన్ జయంతి సందర్భంగా గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు కొత్తపేట లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షున్ని ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి పూలమాలు వేసి ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు . ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శిం చుకొని జీవితంలో ఎన్ని ఆటంకాలు , మనోధైర్యంతోనే ఏ కార్యక్రమమైనా సాధించగలరని హనుమం తుడు మనకు నిరూపించారు. ఆ స్వామి ఆశీస్సులతో , మనందరిలో ఆత్మవిశ్వాసం, అంకితభావం, పెరగాలని ప్రజలకు సేవ చేసే శక్తి మనందరికీ కలగాలని రామ భక్తుడైన హనుమంతుని ఆశీర్వాదం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం ఆలయంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోకొత్తపేట ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న జనసేన పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు. హనుమాన్ జయంతి సందర్భంగా గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు కొత్తపేట లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షున్ని ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి పూలమాలు వేసి ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు . ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకొని జీవితంలో ఎన్ని ఆటంకాలు , మనోధైర్యంతోనే ఏ కార్యక్రమమైనా సాధించగలరని హనుమంతుడు మనకు నిరూపించారు. ఆ స్వామి ఆశీస్సులతో , మనందరిలో ఆత్మవిశ్వాసం, అంకితభావం, పెరగాలని ప్రజలకు సేవ చేసే శక్తి మనందరికీ కలగాలని రామ భక్తుడైన హనుమంతుని ఆశీర్వాదం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం ఆలయంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు , బల్లి రెడ్డి గంగ బాబు, గొల్లపల్లి చిన్న బాబి, బసా చిట్టిబాబు, బలిరెడ్డి నాని బాబు, వినుకొండ అమ్మాజీ, మొగలి రాజా, గండే కిరణ్, అరిపి శ్రీను, పేకేటి సుబ్రహ్మణ్యం , దండు వీరబాబు, అక్కిరెడ్డి శ్రీను, తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించడంలో పోలీసులు ఆదర్శంగా నిలవాలి

**120 మంది సిబ్బందికి హెల్మెట్ల పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ**

**బాపట్ల మే 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై విధులకు వెళ్లే ప్రతి పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించే బాధ్యత నిర్వహించే పోలీసులు తమ భద్రత పట్ల కూడా సమాన శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.మంగళవారం బాపట్లలోని జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో “ఆప్ సబ్ కి అవాజ్” స్వచ్ఛంద సంస్థ సహకారంతో హెల్మెట్ల పంపిణీ చేపట్టారు. జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, హోంగార్డులు, డీపీఓ మహిళా సిబ్బంది, గ్రామ--వార్డు సచివాలయ మహిళా పోలీసులు కలిపి మొత్తం 120 మందికి ఎస్పీ స్వయంగా హెల్మెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఎవరికైనా సంభవించే అవకాశముంటుందని, పోలీస్ ఉద్యోగులు కూడా దీనికి మినహాయింపు కాదన్నారు. ప్రమాదాల్లో తలకు గాయాలే ఎక్కువ మరణాలకు కారణమవుతున్నాయని, హెల్మెట్ వాడకం ద్వారా అలాంటి ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. కొద్దిదూరమే కదా తెలిసిన రోడ్డే కదా అనే నిర్లక్ష్య ధోరణి ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా శిరోరక్ష,ప్రాణరక్ష పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం పెంపొందించేందుకు పోలీస్ శాఖ విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇప్పటికే పోలీస్ సిబ్బందితో పాటు ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు కూడా హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బాపట్ల జిల్లా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఒత్తిడి రోజురోజుకూ పెరుగుతోందని ఎస్పీ పేర్కొన్నారు. సూర్యలంక, వాడరేవు, రామాపురం వంటి ప్రాంతాలకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు వస్తుండటంతో జాతీయ రహదారులపై వాహన రాకపోకలు అధికమయ్యాయని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని భద్రతా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. హెల్మెట్ల పంపిణీ కార్యక్రమానికి సహకరించిన ఆప్ సబ్ కి అవాజ్ సంస్థ ప్రతినిధులను ఎస్పీ అభినందించారు. సంస్థ ప్రెసిడెంట్ వరదమూడి శివ, ఎగ్జిక్యూటివ్ బోర్డ్ సభ్యురాలు డాక్టర్ శనక్కాయల రాధా మాధవి సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, డాక్టర్ ఎస్. రాధా మాధవి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కె. ఈశ్వరరావు, ఆర్ఐలు మౌలిద్దీన్, శ్రీకాంత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పనులు పరిశీలన



**దువ్వూరు, మే 12 (ప్రజా జ్యోతి)** ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలు సమర్ధవంతంగా పని చేయాలనీ ఏపీఓ లక్ష్మి నారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో ఈ పథకం నిర్వహిస్తోందన్నారు. పనిచేసిన వారికి వేతనం కూడా వెంటనే అందిస్తోందన్నారు. అడిగిన ప్రతివారికి జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించటం జరుగుతుందన్నారు.కూలీలు ఉదయం 6.00 గంటలకు పనికి వచ్చి,10.00 గంటలకు పని పూర్తి చేసి వెళ్ళవలసినదిగా తెలిపారు.అదేవిధంగా ప్రతి ఒక్కరూ కొలతల ప్రకారం పనిచేసి ?307/- పొందాలని తెలుపడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాతకు చేయూతనిస్తున్న కూటమి ప్రభుత్వం

**రాయచోటి మార్కెట్ కమిటీ**

**చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి మే 12 ప్రజా జ్యోతి** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్నదాతకు చేయూతనిస్తోందని రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన రాయచోటి పట్టణంలోని మాసాపేటలో గల మార్కెట్ యార్డులో మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ పంటల సాగులో ఆధునిక పద్ధతులు పెరుగుతున్న నేపథ్యంలో కూలీల కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ముందే ఆధునిక వ్యవసాయ పనిముట్లను అందిస్తోందన్నారు.ఇప్పటికే ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పంట కోత యంత్రాలు,పంట నూర్పిడి యంత్రాలను,పవర్ టిల్లర్స్ తదితర యాంత్రికరణ పరికరాలను అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను అర్హులైన రైతులందరికీ పారదర్శకంగా అందించాలని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.రాయచోటి నియోజకవర్గంలో రైతులకు ఆధునిక యాంత్రికరణ పరికరాలను అందించడం ద్వారా వ్యవసాయ పంటల సాగులో నూతన హరిత విప్లవాన్ని తీసుకొచ్చేందుకు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వం యాంత్రికరణ పథకం కింద అన్నమయ్య జిల్లాకు ఒక కోటి 70 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందని,ఈ పథకం ద్వారా 472 మంది రైతులకు యాంత్రికరణ పరికరాలు ఇస్తారని,రైతులు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వము అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని చెప్పారు.ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తూ రైతులను ఆదుకుంటున్నారని తెలిపారు.

## కిశోరి వికాసం...బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది -ఐసీడియస్ సూపర్ వైజర్ వరలక్ష్మి



**దువ్వూరు,మే 12 (ప్రజా జ్యోతి) చాపాడు ప్రాజెక్టు** దువ్వూరు సెక్టార్ సంజీవ రెడ్డి పల్లె అంగన్వాడీ కేంద్రం 2 లో రోజు కిషోరీ వికాసం, సమ్మర్ క్యాంప్ మంగళవారం నిర్వహించారు. ఐసీడియస్ సూపర్ వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ మే 1 నుండి జూన్ 10 వ తేదీ వరకు ప్రతి మంగళ మరియు శుక్రవారం రోజులలో మహిళా మరియు శిశు సంవృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తూమని తెలిపారు. 11 నుండి 18 సంవత్సరాల కిశోర బాలబాలికలను గ్రూప్ లుగా చేసి వారికి ఆరోగ్య, విద్య, చట్టాలు, ఆర్థిక నిర్వహణ, వ్యాయామం, డ్రగ్స్ నియంత్రణ, స్మార్ట్ ఫోన్ వినియోగం,బాల్య వివాహాలు, కెరీర్ పై అవగాహన కల్పిస్తూనున్నమని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని వివరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు కుమారి, నారాయణమ్మ కిశోర బాల బాలికలు,తల్లులు పాల్గొన్నారు.

## కాగువాడలో గ్రామదేవత చెవిటమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగ



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలం కాగువాడ గ్రామంలో గ్రామదేవత చెవిటమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ వేడుకలను గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. మొదటి రోజు అమ్మవారిని గ్రామ ప్రదర్శన నిర్వహించగా, రెండో రోజు సమీపంలోని మహేంద్రతనయ నది నుంచి నీటి కుంభాలను తీసుకువచ్చి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మూడో రోజు ధాన్యాభిషేకం, నాలుగో రోజు కుంకుమాభిషేకం నిర్వహించగా, ఐదో రోజు అమ్మవారి విగ్రహ ఆవిష్కరణ, ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదే రోజు వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గత మూడు రోజులుగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, భక్తులకు ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. గ్రామంలో కులమత భేదాలు లేకుండా చిన్నా పెద్దా అందరూ ఒక్కటై ఈ వేడుకలను నిర్వహించడం విశేషమని గ్రామస్తులు తెలిపారు. చెబిటమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట సందర్భంగా కాగువాడ గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని మాజీ సర్పంచ్ తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో పవనసుతుని కొలిచిన భక్తకోటి

## మండల వ్యాప్తంగా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

## మారుమోగిన 'హనుమాన్' నామస్మరణ

**ఎటపాక, మే 12 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల వ్యాప్తంగా మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. భక్తజన బాంధవుడు, రామబంటు హనుమంతుని జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తడంతో పవిత్ర గోదావరి తీర ప్రాంతం భక్తి పారవ శ్యంలో మునిగిపోయింది. ఆధ్యాత్మిక శోభితం.. ప్రత్యేక పూజలు: మండలంలోని గౌరీదేవిపేట, గన్నవరం, సీతాపురం, గుండాల, నెల్లిపాక, లక్ష్మీపురం తదితర గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాలను విద్యుత్ దీపాలు, పుష్ప మాలలతో సుందరంగా అలంకరించారు. ఆయా దేవాలయాల్లోని ఆంజనేయ స్వామి విగ్రహాలకు అర్చకులు పంచామృత అభిషేకాలు, ఆకుపూజలు, సింధూర అలంకరణలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణలు, సుప్రభాత సేవలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మొక్కులు తీర్చుకున్న భక్తులు: తమ ఇష్టదైవానికి భక్తులు టెంకాయలు కొట్టి, హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీలు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా తగిన చర్యలు తీసు కున్నాయి. అట్టహాసంగా అన్నదాన కార్యక్రమాలు: స్వామి వారి జయంతిని పురస్క రించు కొని పలుచోట్ల ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భారీగా అన్నసమా రాధన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఎండ తీవ్రత దృష్ట్యా మజ్జిగ, శీతల పానీయాలను పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన




భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. మారుమోగిన నినాదాలు: ఆలయ ప్రాంగణాలు "జై శ్రీరామ్.. జై భజరంగబలి" అనే నినాదాలతో మారుమోగాయి. కాషాయ జెండాలతో వీధులన్నీ కళకళలాడాయి. మండల వ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో, అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తజనులు పెద్ద ఎత్తున పాల్గొని హనుమంతుని కృపాకటాక్షాలను పొందారు.

# జి.ఉప్పలపాడు అభయాం జనేయస్వామి ఆలయంలో భక్తుల వెల్లువ

మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి ప్రత్యేక దర్శనం

ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు.

భక్తుల రద్దీతో పోలీసుల ప్రత్యేక బందోబస్తు

దొడియం చెన్నయ్య చెక్కభజన ఆకట్టుకుంది

**మే 12 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని జి.ఉప్పలపాడు గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయస్వామి వారి ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారి దర్శనార్థం వేలాదిగా భక్తులు తరలివచ్చి ఆలయాన్ని కిటకిటలాడించారు. భక్తులతో ఆలయ పరిసరాలు నిండిపోవడంతో గ్రామమంతా భక్తి శ్రద్ధలతో కళకళలాడింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి, రూరల్ సీఐ భాస్కర్ రెడ్డి , పోలీస్ సిబ్బంది తదితర ప్రముఖులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలు కప్పి, స్వామివారి చిత్రపటాన్ని అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. రూరల్ సీఐ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆలయ పరిసరాల్లో బందోబస్తు నిర్వహిస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తులు సక్రమంగా దర్శనం చేసుకునేలా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఇక దొడియం చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సంప్రదాయ చెక్కభజన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చెక్కభజనల నాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోగా, భక్తులు భక్తి పరవశంలో మునిగిపోయారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు భక్తులు కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. అలాగే



ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవా కార్యక్రమాలు కొనసాగించడంతో గ్రామ ప్రజలు, భక్తులు ఆలయ కమిటీని అభినందించారు. భక్తుల రద్దీ, భజన కార్యక్రమాలు, అన్నదాన సేవలతో జి.ఉప్పలపాడు గ్రామం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది.

# శ్రీ హనుమాన్ శోభ యాత్రలో

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల:మే=12ప్రజాజ్యోతి** శ్రీ ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం నంద్యాల పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ హనుమాన్ శోభ యాత్ర జరిగింది.నంద్యాల టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శ్రీ హనుమాన్ శోభ యాత్ర సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని ప్రసంగించారు. హిందువులలో ఐక్యత సాధించేందుకు శ్రీ హనుమాన్ శోభ యాత్ర దోహదపడుతుందని, ప్రతి ఏటా గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో నంద్యాల వి హెచ్ పి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ శోభ యాత్ర జరగడం సంతోషం అన్నారు. ఎంపీ గా తన అవసరం ఉంటే ఉపయోగించుకోవాలని నిర్వాహకులను కోరారు. ఆ హనుమతుండి దీవెనలు నంద్యాల జిల్లా ప్రజలపై ఉండాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాల ఆర్ టీ సి బస్టాండ్ సమీపంలో ఉన్న పురాతన శ్రీ కోదండ రామాలయం, శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ శోభ యాత్రలో నంద్యాల జిల్లా ఆర్ ఎస్ ఎస్ ప్రముఖ్ చిలుకూరి శ్రీనివాసులు, వి హెచ్ పి దక్షిణ భారత ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, శ్రీ శారదా పీఠం దక్షిణ భారత ఉపాధ్యక్షులు డాక్టర్. జి. రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి. తులసి రెడ్డి, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షాది ఖానాలో ఘనంగా "ఆవో ఉర్దూ సిఖే" సమ్మర్ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవం




**రాయచోటి మే 12 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణంలోని షాది ఖానాలో నిర్వహించిన "ఆవో ఉర్దూ సిఖే" (వచ్చి ఉర్దూ నేర్చుకోండి) సమ్మర్ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ సిబ్లీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక విద్యతో పాటు భాషా పరిజ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు. ఉర్దూ భాషకు ప్రత్యేకమైన సాహిత్య, సాంస్కృతిక ప్రాధాన్యత ఉందని, యువత ఉర్దూ భాషను నేర్చుకోవడం ద్వారా మరిన్ని అవకాశాలు పొందగలరని తెలిపారు. అలాగే సమాజంలో విద్యా చైతన్యం పెంపొందించేందుకు ఈ తరహా కోచింగ్ సెంటర్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. "ఆవో ఉర్దూ సిఖే" పేరుతో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ కోచింగ్ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అభినందించారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## సిరివెళ్లలో జియో నెట్‌వర్క్ సమస్యలతో వినియోగదారుల ఆందోళన




**నంద్యాల( శిరివెళ్ల):మే=12 ప్రజాజ్యోతి** సిరివెళ్ల మండల కేంద్రంలో జియో మొబైల్ నెట్‌వర్క్ సరిగా పనిచేయకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా కాల్స్ కలవకపోవడం, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడం, ఫోన్ చేసినా సిగ్నల్ అందకపోవడం వంటి సమస్యలు ఎక్కువగా ఎదురవుతున్నాయని స్థానిక కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు, ఆసుపత్రులు లేదా ఇతర సేవలకు ఫోన్ చేయాలన్నా కాల్స్ వెళ్లకపోవడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులు, ఉద్యోగులు కార్యాలయ పనులు, వ్యాపారులు డిజిటల్ లావాదేవీలు నిర్వహించడంలో తీవ్ర ఆటంకాలు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే నెట్‌వర్క్ సమస్యలు ఉండగా, మండల కేంద్రంలో కూడా ఇదే పరిస్థితి నెలకొనడం బాధాకరమని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత జియో సంస్థ అధికారులు వెంటనే స్పందించి నెట్‌వర్క్ సమస్యలను పరిష్కరించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సిరివెళ్ల మండల కస్టమర్లు కోరుతున్నారు.

# ఆంజనేయుడు.. తమలపాకులు

నంద్యాల(కోవెలకుంట్ల):మే=12 ప్రజాజ్యోతి వేదపండితుడు తంబ్బల్ల మహేశ్వరయ్య మాటల్లో ఓసారి సీతారాములు తమల పాకులు సేవిస్తున్నారట. అమ్మ సీతమ్మ చిలుకలు చుట్టి రాముని నోటికి అందిస్తుంటే రాముని నోరు ఎర్రగా అవుతూ చూడడానికి మనోహరంగా కనిపించాడట. అక్కడే ఉన్న ఆంజనేయుడు అమ్మా పచ్చని ఆకులు ఇస్తున్నావు. రాముని నోరు మాత్రం ఎర్రని పండులాగా తయారు అవుతోంది ఏమిటి అని అడిగాడట. రామునికి తమలపా కులంటే ఇష్టం అందుకే రాముని నోట్లో కి వెళ్లగానే అవి అన్నీ పండ్లు అయిపో తున్నాయి అందట సీతమ్మ. అంతే రాముల వారికి తమలపాకులంటే అంత ఇష్టమా నేనా తమలపాకులనే చుట్టుకుంటా అని నాగవల్లిని తన శరీరమంతా పేర్చుకుని రామునికి కనిపించాడట పవనపుత్రుడు.




అపుడు రాముడే నీకు ఎవరైతే తమలపాకులతో పూజ చేస్తారో వారికి తీరని కోరికలంటూ ఏమీ ఉండవు ఆంజనేయ అన్నాడట. కలియుగంలో నీవే నా భక్తుల కోరికలను తీర్చుము అని కరువలిపట్టికి ఆజ్ఞ ఇచ్చాడట రాముడు. అందుకే హనుమన్నకు తమలపాకులతో పూజ, సంసారంలో ప్రశాంతతను కోరేవారు ఆంజనేయుని తమలపాకు దండ వేస్తే వారికి శాంతి లభ్యమవుతుంది. గౌరవహీనంగా తమ బతుకులున్నాయనుకొనేవారు. కూడా నాగవల్లిని అంజన్నకు సమర్పిస్తేచాలు వారికి గౌరవ మర్యాదలు లభ్యమవుతాయి. హనుమంతునికి తమలపాకులను సమర్పించిన వారికి సకల సంపదలు, ఆయురారోగ్యాలు లభిస్తాయి. సుందరకాండ పారాయణ చేసి తమలపాకుల దండ హనుమన్నకు వేస్తే అన్నింటా విజయం లభిస్తుంది. సంపాదకీయం తంబల్ల మహేశ్వరయ్య కంపమల్ల.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్ రెడ్డి గారి పెద్దమ్మ జాతర ఆహ్వానం



**నంద్యాల (సంజామల):మే=12 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం సంజామల మండల కేంద్రంలో జరగబోయే పెద్దమ్మ జాతర సందర్భంగా... వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు వచ్చే అన్ని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గుళ్ళదుర్తి గ్రామం నుండి రావలసిందిగా కోరడమైనది పార్కింగ్ సదుపాయం: గుళ్ళదుర్తి గ్రామ రహదారి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది. వినతి: జాతరకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించి, జాతరను భారీ విజయవంతం చేయాలని మనవి. అందరం కలిసి పెద్దమ్మ జాతరను ఘనంగా జరుపుదాం గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి సంజామల.

## ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు సాలూరు లో హనుమాన్ జయంతి



సందర్భంగా మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి గారు సాలూరు పట్టణం 18వ వార్డులో ఏర్పాటు చేసిన శ్రీ హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం సాలూరు పట్టణంలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా స్వామివారిని ప్రార్థించారు.

# నోయిడా కార్మికులపై ప్రభుత్వ నిర్బంధం ఆపాలి

8 గం॥ల పనిదినాన్ని పటిష్ఠంగా అమలుచేయాలి

ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

కనీసవేతనం 35 వేలు చెల్లించాలి

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**మదనపల్లి మే 11 ప్రజా జ్యోతి** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఒక ప్రధాన పారిశ్రామిక నగరం అయిన నోయిడా పారిశ్రామిక కార్మికులు చేస్తున్న పోరాటానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ సంపూర్ణ సంఘీభావంతెలిపారు. మంగళవారం నేషనల్ డిమాండ్స్ డే సందర్భంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మదనపల్లి లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ నోయిడాలో తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులపై ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ చర్యలను వెంటనే నిలిపివేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే వారిపై దాడులు చేయడం, అరెస్టులు, బెదిరింపులకు పాల్పడటం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేయడం దారుణమన్నారు. ముఖ్యంగా 8 గంటల పనిదినాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీ కరణను వెంటనే ఆపాలని, కార్మికులకు కనీస వేతనం రూ35 వేలుగా అమలు చేయా లని డిమాండ్ చేశారు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులపై దాడులు, వేధింపులు నిలిపి వేయా లని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాసే చర్యలను ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తోందని, కార్మికుల న్యాయమైన పోరాటాలకు సంఘీభావంగా నిలుస్తామని సాంబశివ తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దేవా, జానకి, ఇంద్రాణిరాదా, చంద్రనర్సింహులు, కదిరెప్ప, ఆనంద, తదితరులు పాల్గొన్నారు

# చెన్నూరు మండలంలో ఘనముగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు





**ప్రజా జ్యోతి, చెన్నూరు, మే 12 మండలంలో** శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెన్నూరు లోని బ్రాహ్మణ వీధిలో శ్రీ వీరాంజనేయ స్వామి హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు అనంతరం తెల్లవారుజాము నుండి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు ప్రత్యేక దర్శనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు చెన్నూరు కు చెందిన సాంబరాజు లక్ష్మీదేవి దంపతులు వారి కుమారులు రామచంద్ర రాజు, సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు, అదేవిధంగా మండలంలోని బుడాయి పల్లె, చిన్న మాచుపల్లి, రెడ్డివారి వీధిలోని బాలాంజనేయ స్వామి ఆలయం నందు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయాలను మధ్యాహ్నం 12:30 నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి స్వామి వారి గ్రామోత్సవం అత్యంత వేమంగా న నిర్వహించారు. గ్రామోత్సవంలో కోలాటం, వివిధ సాంస్కృత కార్యక్రమాలు, భక్తులు రంగులు జల్లుకుంటూ ఆనంద ఉత్సవాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో అధిక పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో పవనసుతుని కొలిచిన కొంగు బంగారం

జిల్లా వ్యాప్తంగా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

మారుమోగిన 'హనుమాన్' నామస్మరణ



**నంద్యాల:మే =12 (ప్రజాజ్యోతి):** నంద్యాల జిల్లా లోమంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. భక్తజన బాంధవుడు, రామబంటు హనుమంతుని జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తడంతో పవిత్ర గోదావరి తీర ప్రాంతం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ఆధ్యాత్మిక శోభితం.. ప్రత్యేక పూజలు: జిల్లాలోని శ్రీశైలం మహానంది యాగంటి, అహెబులం శిరివెళ్ల బనగానపల్లె సంజామల అవుకు ఊయలవాడ కొలిమిగుండ్ల తదితర మండలాలోని గ్రామాల్లో హనుమాన్ దేవాలయాలను విద్యుత్ దీపాలు, పుష్ప మాలలతో సుందరంగా అలంకరించారు. ఆయా దేవాలయాల్లోని ఆంజనేయ స్వామి విగ్రహాలకు అర్చకులు పంచామృత అభిషేకాలు, ఆకుపూజలు, సింధూర అలంకరణలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణలు, సుప్రభాత సేవలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మొక్కులు తీర్చుకున్న భక్తులు: తమ ఇష్టదైవానికి భక్తులు టెంకాయలు కొట్టి, హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీలు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నాయి. అట్టహాసంగా అన్నదాన కార్యక్రమాలు: స్వామివారి జయంతిని పురస్కరించుకొని పలుచోట్ల ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భారీగా అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఎండ తీవ్రత దృష్ట్యా మజ్జిగ, శీతల పానీయాలను పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. మారుమోగిన నినాదాలు: ఆలయ ప్రాంగణాలు "జై శ్రీరామ్.. జై భజరంగబలి" అనే నినాదాలతో మారుమోగాయి. కాషాయ జెండాలతో వీధులన్నీ కళకళలాడాయి నంద్యాల జిల్లా వ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో, అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తజనులు పెద్ద ఎత్తున పాల్గొని హనుమంతుని కృపాకటాక్షాలను పొందారు.

## కూనవరంలో ఘనంగా ప్రారంభమైన 'కిషోరి వికాసం' వేసవి శిక్షణా కార్యక్రమం

ఆత్మవిశ్వాసం, జీవన నైపుణ్యాలపై కిషోరి బాలికలకు ప్రత్యేక శిక్షణ



**కూనవరం, మే 12 (ప్రజాజ్యోతి):** కూనవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కిషోరి బాలికల సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని లక్ష్యంగా పెట్టుకుని నిర్వహిస్తున్న 'కిషోరి వికాసం' వేసవి శిక్షణా కార్యక్రమం మంగళవారం కూనవరంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో మల్లికా మాట్లాడుతూ, జూన్ 11 వరకు వేసవి సెలవుల సందర్భంగా ప్రతి మంగళవారం, శుక్రవారం ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 11 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కిషోరి బాలికలు కూనవరం ఉన్నత పాఠశాలలో హాజరై శిక్షణ పొందుతున్నట్లు చెప్పారు. శిక్షణలో భాగంగా బాలికలకు జీవన నైపుణ్యాలు, ఆత్మ అవగాహన, సమర్థవంతమైన కమ్యూనికేషన్, భావోద్వేగ నియంత్రణ, ఆత్మవిశ్వాసం పెంపు, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పదో తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో తొలి మూడు స్థానాలు సాధించిన కూనవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు, విజయ సాధన విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నయోమి రాణి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పారావు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వర్ణ గ్రామ మహిళా పోలీసు మరియు పలువురు పాల్గొన్నారు.

## రహదారి నియమాలు పాటిద్దాం ప్రాణాలు కాపాడుదాం

కూనవరం ఎస్సై బి. రామకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**కూనవరం, మే 12 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం చూచిరేవులగూడెం గ్రామ సచివాలయంలో రహదారి భద్రతపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనవరం ఎస్సై బి. రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, యువత, గ్రామస్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై బి. రామకృష్ణ మాట్లాడుతూ, "రహదారి నియమాలు పాటిద్దాం -- ప్రాణాలు కాపాడుదాం, సురక్షిత ప్రయాణం మనందరి బాధ్యత, వేగం వద్దు -- ప్రాణం ముద్దు" అని పిలుపునిచ్చారు. ప్రతి గంటా దేశవ్యాప్తంగా అనేక మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, వాటిలో సుమారు 70 శాతం ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే సంభవిస్తున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా 80 శాతం వరకు ప్రాణనష్టం నివారించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అలాగే చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రుల బాధ్యతారాహిత్యంగా పరిగణించబడుతుందని, అలాంటి సందర్భాల్లో చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఇటీవలి కాలంలో కొంతమంది యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యసనాలకు పాల్పడే వారిపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో గ్రామ ప్రజలు, యువకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలి




**గుంతకల్లు మే 12 (ప్రజా జ్యోతి):** గుంతకల్ పట్టణంలో ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ దగ్గర ధర్నా నిర్వహించి. అనంతరం రెవెన్యూ ఆఫీసర్ జయరాం కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి డి ఎస్ యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ప్రభుత్వాన్ని బంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఫ్లెక్సీలను నిర్వహించడం జరిగింది. ఏ విధంగా ఆ యొక్క ఫ్లెక్సీలో మా స్కూల్లో నే మా విద్యార్థుల కే మార్కు లు బాగా వచ్చాయి అంటూ ఒకరు. మా స్కుల్లో మార్క్స్ బాగా వచ్చాయంటూ విచ్చల విడిగా ప్రచార ఫ్లెక్సీలను నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ఫ్లెక్సీలను చూసి విద్యార్థులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మాయ పెట్టి విద్యార్థులను స్కూల్లో జాయిన్ చేపించుకొని విచ్చలవిడిగా ఫీజుల దోపిడీలు కు పాల్పడుతున్నా రు. అదేవిధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను హాల్ టికెట్ ఇచే సమయంలో కూడా ప్రైవేట్ స్కూల్స్ చాలా ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుంది. ఇంత అరాచకాలకు పాల్పడుతున్న టువంటి ప్రైవేట్ స్కూల్స్ ఎటువంటి పర్మిషన్ తీసుకో కుండా అక్రమంగా ఫ్లెక్సీలు నిర్వహించినటువంటి ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని.ఆ ఫ్లెక్సీల ను తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలోన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుడుదామని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి.రాజేష్, పి.డి.ఎస్.యు పట్టణ నాయకులు సాయి, ప్రభాస్, కమల్, అరవింద్, రోహిత్, గౌతమ్, వినయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాజు పేటకాలనీలో





**ఘనంగాఆంజనేయస్వామి జయంతి వేడుకలు!..**

**జైశ్రీరామ్ జై జై శ్రీరామ్!..**

**వి.ఆర్.పురం,మే12(ప్రజాజ్యోతిపతినిధి)**మండలంలోని రాజు పేట కాలనీలోశ్రీ ఆంజనేయ స్వామి జయంతివేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధల తోఘనంగానిర్వ హించారు. పురో హితులు సతీష్ కుమార్,ఈసందర్భంగా ఆలయం లోప్రత్యేక పూజలు, అభిషేకాలు, హనుమాన్ చాలీసా పారాయ ణంనిర్వ హించారు. ఉదయం నుంచేభక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామప్రధాన పురవీధుల్లో స్వామివారి ఊరేగి ంపునిర్వ హించారు. భక్తులు, జైశ్రీరామ్ నినాదాల మధ్య అంగరంగ వైభవంగాసాగింది. రాజుపేట, కాలనీలో భక్తి పారావంశంతో మారుమ్రోగింది. ఇంటింటికీ జై ఆంజనేయ జెండాలు పెట్టుకున్నారు.ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. వేడుకలు ప్రశాం తవాతావరణంలో ఎటువంటి అవంచనియాలు తావులేకుండా విజయవంతంగా ముగిశాయి.గ్రామస్తులు,గ్రామ పెద్దలు,భక్తజనులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కరోనా లో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలి

**గుంతకల్ రైల్వే స్టేషన్లో యుద్ధ ప్రాతిపదికన 24 భోగిలు నిలిపే ఫిట్ లైన్ ఏర్పాటు చేయాలి**

**బెంగళూరు అనంతపురం ప్యాసింజర్ ట్రైన్ ను గుంతకల్ వరకు పొడిగించాలి**

**ఎంపీకి సిపిఐ నాయకులు వినతి**

**గుంతకల్లు మే 12 (ప్రజా జ్యోతి):** కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లను వెంటనే పునరుద్ధరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక గుంతకల్లు రైల్వే స్టేషన్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ డివిజన్లో సమస్యలపై ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ కి మరియు డి.ఆర్.ఎం. చంద్రశేఖర్ గుప్తా కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు, సిపిఐ పట్టణ కార్యదర్శి అసెంబ్లీ గౌస్ మాట్లాడుతూ రైల్వే ఫీడ్ లైన్ లో విజయవాడ, కాకినాడ, నరసాపూర్, మచిలీపట్నంలో ఉందని అన్నారు. గుంతకల్లు డివిజన్లో కేవలం ఒక తిరుపతి లో మాత్రమే ఫిట్ లైన్ ఉందని గుంతకల్లు స్టేషన్లో కూడా యుద్ధ ప్రతిపాదికన 24 భోగి నింపే విధంగా ఫిట్ లైన్లను ఏర్పాటు చేసి రైల్వే కోచ్ మెయింటెనెన్స్ డిపోను గుంతకల్లు రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. గుంతకల్లు రైల్వే స్టేషన్ మీదుగా ఈ క్రింది రైల్లోను ప్రయాణికులు సౌకర్యార్థం నడిపించాలని కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లను పగటి పూట ప్రయాణించే హుబ్లీ విజయవాడ మరియు యశ్వంత్పూర్ విజయవాడ అప్పట్లో కరోనా వల్ల నిలిపి వేశారు. 56501 ,56502, 6503, 56504 ను తిరిగి కొనసాగించాలని అన్నారు. యశ్వంత్ టాటా నగర్ ఎక్స్ప్రెస్ (18111/13) బైపాస్ లైన్ మీదగా పంపుతు న్నారని వెంటనే పునరుద్ధరిం చి గుంతకల్లు మీదు గా వచ్చిపోయే విధంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బెంగళూరు అనంతపూర్ ట్రైన్ నెంబర్ 66560(2.00 గంటలకు చేరుకుంటుంది ఈ ట్రైన్ గుంతకల్లు వరకు పొడిగించే ప్రయాణికుల సౌకర్యం వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని ఇది వరకు ఉన్న గుల్బర్గా గుంతకల్లు ప్యాసింజర్ ను తిరిగి కొనసాగించాలని అన్నారు. కాచిగూడ, కర్నూల్ తుంగభద్ర ఎక్స్ప్రెస్ 17023/17024 గుంతకల్లు వరకు పొడిగించాలినీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ కమిటీ సభ్యులు దేవేంద్ర, సురేష్, దాసరి శీన, ఉమర్ భాష, పి ఆర్ గౌడ్, గడ్డం భాష తదితరులు పాల్గొన్నారు.




# వైద్య సేవల వెన్నెముక నర్సులే





**అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కోతులగుట్ట సీహెచ్‌సీ**

**నర్సుల సేవలు అమూల్యం: సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు**

**కూనవరం, మే 12 (ప్రజాజ్యోతి):** వైద్య రంగంలో నర్సులు పోషిస్తున్న పాత్ర అమూల్యమైందని, రోగుల ఆరోగ్య సంరక్షణలో వారి సేవలు వెలకట్టలేనివని కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు అన్నారు. మంగళవారం కోతులగుట్ట సీహెచ్‌సీలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక నర్సింగ్ సేవలకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డా. మహేష్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 12న ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపం చవ్యాప్తంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. నర్సింగ్ వృత్తికి గౌరవం, హుందా తనం తీసుకువచ్చిన మహనీయురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ అని కొనియాడారు. ప్రతి ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులకంటే ముందు సేవలు అందించేది నర్సులేనని, రోగుల ఆరోగ్య పరిరక్షణలో వారు అహర్నిశలు శ్రమిస్తూ వైద్య రంగానికి వెన్నెముకగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక దినోత్సవం జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సి. తేజ, డా. ప్రజ్వల, హెడ్ నర్స్ బి. బొజ్జి, రాజమణి, నరసమ్మ, అమరావతి, తులసి, తుష్టి, జోగారావు, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సత్యవాణి, జానీ, ప్రసాద్, దిలీప్, అంజిబాబు, కన్నమ్మ, సుమిత్ర, లక్ష్మి, భద్రమ్మ, అఖిల్, బాపిరాజు, భద్రకాళి, పావని తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**పెద్దకడబూరు మే 12 (ప్రజా జ్యోతి)** పెద్ద కడబూరు: మండల కేంద్రంలోని పాతూరులో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వారి విగ్రహానికి తెల్లవారుజామున కుంకుమార్చన, ఆకు పూజ, పంచామృత అభిషేకాలు, విశేష పూజలను ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని గ్రామ చావిడి దగ్గర ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఉదయాన స్వామి వారి చాయ చిత్రపటాన్ని గ్రామ పురవీధుల గుండా, అశేష జనవాహిని మధ్య, మంగళ వాయిద్యాలు మధ్య రథోత్సవంతో ఊరేగించారు. అలాగే స్వామి వారి భక్తులైన చాకలి గౌరమ్మ గారి అల్లయ్య 20116 రూపాయలను, ఆలయ అభివృద్ధి కొరకై ఆలయ పెద్దలకు అందజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు లింగన్న, జీలకర్ర వెంకట కృష్ణమూర్తి, జల్లి హనుమన్న, అడవి బజారప్పా, బయప్ప, జెల్లీ రామన్న, గుంటెప్ప, జింక నారాయణ. తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల సమస్యకు పరిష్కారం మరమ్మతులకు నిధులు మంజూరు

చొరవ చూపిన సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు




**తాళ్లపూడి, మే 12, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి ఎస్సీ కాలనీలో గల ఎంపీపీ స్కూల్ లోతట్టు ప్రాంతంగా మారడంతో వర్షాకాలంలో నీరు బయటకుపోయే మార్గం లేక పాఠశాల లోపలికి వర్షపు నీరు ప్రవేశించి విద్యార్థులు నానా ఇబ్బందులు పడేవారు.అలాగే స్కూలు పైకప్పు పాడైపోయి పాఠశాల అంతా వర్షపు చినుకులతో విద్యార్థులు కూర్చుని చదువుకోవడానికి వీలులేని పరిస్థితి ఉండేది ఈ విషయాన్ని తెలుసుకున్న సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర దృష్టికి సమస్యను. తీసుకువెళ్లి పాఠశాల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాఠశాల పై కప్పు, మరియు పాఠశాల ఆవరణ ఎత్తును పెంచేందుకు సుమారు 6 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సర్వశిక్షా అభియాన్ ఈఈ గురవయ్య పాఠశాలను పరిశీలించారు. పాఠశాల సమస్యకు పరిష్కారం చూపడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొండబాబు, మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు టోపీలు పంపిణీ చేసిన కమిషనర్ లక్ష్మీదేవి

**గుంతకల్లు మే 12 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులకు



వేసవి కాలం లో ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్మికులు పనిచేయుటకు టోపీ లను మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నందు శానిటరీ ఇన్స్పెక్టర్ రవి, ఏఈ ప్రతాప్ మరియు సానిటరీ సెక్రెటరీస్ పాల్గొన్నారు.

## పరిశ్రమలకు భూసేకరణ భూమిని ఇచ్చేందుకు రైతులు ముందుకు రావాలి

తహసీల్దార్ లక్ష్మీ లావణ్య




**తాళ్లపూడి, మే 12, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో పరిశ్రమల ఏర్పాటుకు భూ సేకరణ చేస్తున్నట్టు తహసిల్దార్ లక్ష్మీ లావణ్య పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకురావాలని తహసిల్దార్ కోరారు. పది ఎకరాలు ఆపైన ఒక బ్లాక్ గా ఏర్పడి భూమి విక్రయించేవారు, మరియు లీజు కి ఇవ్వడానికి సముఖముగా ఉన్నవారు తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు. ఏ ఒక్క రైతు వద్ద నుండి కానీ బలవంతంగా భూ సేకరణ జరగదని రైతుల ఇష్ట ప్రకారం మాత్రమే తీసుకోవడం జరుగుతుందని రైతులు సహకరించాలని, ఏమైనా సందేహాలు ఉంటే తహసీల్దార్ కార్యాలయం ను సంప్రదించాలని ఆమె అన్నారు.

## ఎం ఈ ఓ కు వినతిపత్రం అందించిన ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం



**తాళ్లపూడి, మే 12, ప్రజాజ్యోతి న్యూస్** ప్రవేట్ స్కూల్స్ ప్రమేయం లేకుండానే ఆయా స్కూల్స్ లో చదువు చున్న విద్యార్థులను డ్రాప్ బాక్స్ లో పెట్టి ఆపై వారికీ నేరుగా ప్రభుత్వ బడుల్లో ప్రవేశం కల్పించడం సరైన విధానం కాదని దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని కోరుతూ తాళ్లపూడి ప్రవేట్ స్కూల్స్ యాజమాన్యం సభ్యులు తాళ్లపూడి ఎం ఈ ఓ కు వినతి పత్రం అందచేశారు. దీనిపై ఎం ఈ ఓ 1 బాలమణి, ఎం ఈ ఓ 2 నెహ్రూజీ సానుకులంగా స్పందించి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలిపారు

# నోయిడా కార్మికుల మీద మోపిన అక్రమ కేసులను రద్దుపరిచి , వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్టియు నిరసన

**గుంతకల్లు మే 12 (ప్రజా జ్యోతి):** నోయిడా కార్మికుల మీద మోపిన అక్రమ కేసులను రద్దుపరిచి, వెంటనే విడుదల చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది. ఐఎఫ్టియు పట్టణ అధ్యక్షులు రామ్ దాస్ మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో నోయిడా పారిశ్రా మిక వాడలో ఏప్రిల్ 13వ తారీకున కార్మికులు వేతనా లు పెంచాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది కార్మికులతో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. దీనిని ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా అణిచివేసి వందలాది మంది కార్మికుల మీద అక్రమ కేసులను బనాయించి జైలుకు పంపించడం జరిగినది. కార్మిక సంఘాలు దీన్ని వ్యతిరేకిస్తూ ముక్తకంఠముతో ఖండిస్తూ నిరసన కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నది. చత్తీస్గడ్ రాష్ట్రంలో వేదాంత పవర్ ప్లాంట్ లో ఏప్రిల్ 14వ తారీ ఖున బాయిలర్ బ్లాస్ట్ జరిగి 17 మంది కార్మికులు మరణిం చడం, 36 మంది కార్మికులకు రక్త గాయాలు కావడం పని ప్రదేశాలలో కార్మికులకు భద్ర తా చర్యలు చేపట్టడంలో యాజమాన్యం నిర్లక్ష్యం కారణం గానే ఈ సంఘటన జరిగిందని, దీనికి పూర్తి బాధ్యత యాజమాన్యం వహించాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని విధానాన్ని పటిష్టంగా అమలు పరచడం, పని ప్రదేశాలలో కార్మికులకు భద్రతాపరమైన చర్యలు తీసుకోవడం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడం, నాలుగు లేబర్




కోడ్లను రద్దుపరిచి, పాత కార్మిక చట్టాలను పునర్సరిం చడం, అసంఘటిత కార్మికు లకు అందరికీ సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి పిఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం తదితర డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది. పై డిమాండ్లన్నీ పరిష్కరించ కపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమా లు నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు జిలాన్ రఘునాథ్ రెడ్డి, నారాయణ, భాష, పి డి ఎస్ యు నియోజకవర్గం కార్యదర్శి వినోద్, సాయి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**అనుమతులు వచ్చినా ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ ఇంటర్ కళాశాలను**

**రాబోయే విద్యా సంవత్సరంలో ప్రారంభించాలి:- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్**

**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి మే 12** మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలం చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక ఇబ్బంది పడుతున్నారని, మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే గ్రామీణ పేద విద్యార్థులకు గొప్ప అవకాశం గా వారి భవిష్యత్తుకు ఉన్నత చదువులు చదివే దిశలో అడుగులు వేసేందుకు డిగ్రీ కళాశాల చక్కగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. బ్రహ్మంగారి మఠం మండలంలో అధిక శాతం జనాభా ఎస్సీలు పేదలు ఉన్నారని వీరు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉండడంతో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో అధిక ఫీజులు చెల్లించలేక విద్యార్థులు ఇంటర్మీడియట్ తోనే చదువులు మానేసి కూలీలుగా మారి వ్యసనాలకు అలవాటు పడుతున్నారని, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా పేద విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఇది ఒక వరంలా పనిచేస్తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మంజూరైనటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల గదులు ఏర్పాటు చేసినప్పటికీ ప్రారం భానికి నోచుకోలేదని రాబోయే విద్యా సంవత్సరంలో జూనియర్ కళాశాల తరగతులు ప్రారం భించి పేద విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పాత గురు కుల పాఠశాల ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాలకు ఉపయో గించుకో వాలని అయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు బ్రహ్మంగారిమఠంలో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేలా మైదుకూరు శాసనసభ్యులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బ్రహ్మంగారిమఠంలో జూనియర్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసేందుకు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా విద్యార్థి యువజన ప్రజా




సంఘాలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణ భరత్ మునిరత్నం పాల్గొన్నారు

# విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన ఆధ్వర్యంలో







**భారీ ర్యాలీ!..**

**వి.ఆర్.పురం,మే12(ప్రజాజ్యోతిప్రతినిధి) పోలవరంజిల్లా** వరరామచం ద్రాపురం,మండల కేంద్రంలోని రాజుపేట,కాలనీ గ్రామంలో, శ్రీఅభయఆం జనేయస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, విశ్వహిందూ ధర్మపరిరక్షణరామసేన అధ్యక్షులు కంబాలశ్రీ నివాసరావు,ఆధ్వర్యంలో భారీర్యాలీ ఘనంగా నిర్వహించారు.విశ్వహిందూధర్మ పరిరక్షణ రామసేన పోలవరం జిల్లా ఇంచార్జ్ కడబాల సుధా, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి, సమక్షంలో,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభయ ఆంజనేయస్వామి భక్తులతో భారీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ర్యాలీ రాజుపేట కాలనీ గ్రామంలోని ప్రధాన వీధులగుం డాసాగింది.భక్తి శ్రద్ధల మధ్య ముగిసింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందూధర్మ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.యువత ధార్మిక విలువలను కాపాడుతూ సమాజసేవలో భాగస్వాములు కావాలనిసూ చించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో రామసేన కార్యకర్తలు, భక్తులు,గ్రామస్థులు పాల్గొని శ్రీఅభయఆం జనేయస్వామికి ప్రత్యేకప్రా ర్థనలుచేశారు. భక్తుల జై శ్రీరాం జై జై శ్రీరామ్ నినాదాలతో ప్రాంతం మార్మోగింది.ఈకార్యక్రమంలో భక్తుజ నులు హిందూ ధర్మ పరిరక్షణరామసేన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**తాళ్లపూడి, మే 12, ప్రజాజ్యోతి న్యూస్** హనుమాన్ జయంతి సందర్భంగా తాళ్లపూడి మండల పరిధిలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయాలలో హనుమాన్ జయంతి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తాళ్లపూడి మెయిన్ రోడ్డులో గల ఆంజనేయ స్వామి గుడి దగ్గర భక్తులకు పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమత్ భక్త బృందం



చిరువూరి శ్రీను, గోకవరపు జితేంద్ర రవి, మారం కృష్ణ ప్రసాద్ (కె పి) కదలి కిరణ్ కుమార్, చెక్క నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**చింతూరు,మే 12 ప్రజాజ్యోతి** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలను చింతూరు మండలంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ జమాల్ ఖాన్ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పార్టీ బలోపేతానికి, కార్యకర్తలలో భరోసా నింపడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు.గాజువాక ఎమ్మెల్యేగా ఆయన చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపే చొరవ అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి, ప్రజలకు సేవ చేయాలని.. భగవంతుడు ఆయనకు పరిపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సల్మాన్ రాజు,క్లస్టర్ ఇంచార్జ్ ఒబిలీనేని నర్సింహారావు,కో క్లాస్టర్ ఇంచార్జ్ రామారావు, మండల ఉప అధ్యక్షులు కట్ట శంకర్,బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల శ్రీరామ మూర్తి, తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

## రేలా ఉత్సవాలను జయప్రదం చేయండి

**ఆదివాసీ సంస్కృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత**

**గిరిజన సంఘం నాయకుడు పాయం సీతారామయ్య పిలుపు**





**కూనవరం, మే 12 (ప్రజాజ్యోతి):** రంపచోడవరంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరగ బోయే 'రేలా ఉత్సవాలను' ఆదివాసీ లందరూ ఐక్యంగా తరలివచ్చి జయప్రదం చేయాలని గిరిజన సంఘం నాయకులు పాయం సీతారామయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం మండలంలోని కొండా యిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీలతో ఆయన సమావే శమయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవాల వాల్పోస్టర్ను విడుదల చేసి మాట్లాడారు. ఈ నెల 24, 25, 26 తేదీలలో రంపచో దవరం వేదికగా మూడు రోజుల పాటు ఈ వేడుకలు జరుగుతాయని ఆయన వివరిం చారు. ఈ సందర్భంగా సీతారా మయ్య మాట్లాడుతూ.. "ఆదివాసీల విశిష్ట సంప్రదాయాలను, కళలను, సంస్కృతిని భావి తరాలకు అందించడమే ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు .ఆధునిక పోకడల్లో అంతరించిపోతున్న గిరిజన ఆచారాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నా రు.కేవలం పండుగలే కాకుండా, గిరిజన చట్టాలను కాపాడుకోవడానికి, అటవీ హక్కుల రక్షణ కోసం గిరిజనులు ఏకం కావాలని ఆయన కోరారు. ఈ భారీ ఉత్సవాలకు గ్రామ గ్రామం నుండి గిరిజనులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య, పొద్దయ్య, రైతు సంఘం నాయకులు మేకల నాగేశ్వరావు, కర్నాటి శ్రీనివాసరావు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపిక.....




**చాగలమర్రి , మే 12(ప్రజాజ్యోతి న్యూస్) ;** మండలంలోని చింతలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పల్లవి అనే విద్యార్థిని జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జేవి.సుబ్బరాయుడు తెలిపారు. ఈ విద్యార్థిని ఈనెల 5వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు కర్నూలు జిల్లా గోనెగండ్ల గ్రామంలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలలో నంద్యాల జిల్లా జట్టు తరఫున పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైంది. ఈ విద్యార్థిని ఈనెల 22 నుంచి 27వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో జరగబోయే జాతీయస్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని పి.డి దాదా పీర్ తెలిపారు. విద్యార్థి యొక్క అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లింగమూర్తి , గ్రామ పెద్దలు అభినందించారు.

# గూటాలలో ఘనంగా 'జై శ్రీరామ్' క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం







ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరిలి ముఖ్య అతిథిగా పాల్గొని రూ.23,000 విరాళం ప్రకటించారు

**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** పోలవరం మండలంలోని గూటాల గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 'జై శ్రీరామ్ క్రికెట్ టోర్నమెంట్' అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ క్రీడా సంబరానికి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. క్రీడాస్ఫూర్తితో రాణించాలి కార్యక్రమంలో భాగంగా ఆమె రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి క్రీడా పోటీలను ప్రారంభించిన ఆమె, స్వయంగా బ్యాట్ పట్టి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్‌లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. యువత క్రీడలను కేవలం వినోదంగానే కాకుండా, వృత్తిగా స్వీకరించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని క్రీడాకారులకు సూచించారు. రూ. 23,000 విరాళం అందజేత గ్రామాల్లో క్రీడల పట్ల యువత చూపిస్తున్న ఆసక్తిని అభినందిస్తూ, టోర్నమెంట్ నిర్వహణ కోసం తన వంతు సహాయంగా రూ. 23,000 నగదును విరాళంగా అందజేశారు. ఇంతటి చక్కని పోటీలను నిర్వహిస్తున్న ఆర్గనైజర్ల కృషిని ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గూటాల హైస్కూల్ హెచ్ఎం చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి పద్మశ్రీ, మహిళా పోలీస్ స్వాతి పాల్గొన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్లు పాశర్ల రాంబాబు, కరుముజ్జి రామాంజినేయులు, తుంపెల్లి వీరబాబు, పాలూరి రామాంజినేయులు ఇతర కమిటీ సభ్యులు జగదీశ్వరి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు మరియు గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలచట్ల గ్రామంలో ఘనంగా ఆంజనేయ స్వామి ఊరేగింపు





**ప్యాపిలి, మే 12 (ప్రజాజ్యోతి ):-** ప్యాపిలి మండలంలోని కల చెట్ల గ్రామంలో వెలసిన కలచట్ల ఆంజనేయస్వామి జన్మదిన సందర్భంగా గ్రామంలోని పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో ఒక పండుగలా స్వాములవారిని గ్రామంలో ఊరేగింపుగా ప్రతి గడపగడపకు ఊరేగింపుగా చేయడం ఆనవాయితుగా జరుగుతుంది స్వాములవారిని ఊరేగించడం గ్రామ ప్రజలు ఎంతో ఘనంగా ఈ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఊరంతా భాజా భజంత్రీలతో జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ చిన్న పిల్లలు కోలాటం తో ఆంజనేయస్వామి భజన పాటలతో ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు అన్న దాన కార్యక్రమాలు నిర్వాహిం చనున్నట్లు ఉత్సవం కమిటి నిర్వాహకులు, పూజారులు తెలిపారు. కావున. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ.. గత సం వత్సరం నుండి ఆంజనేయ స్వామి పుట్టినరోజు వేడుకలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరూ పల్లకిని మోస్తూ, భజనలు చేస్తూ వరుణ దేవుడిని కరుణించి ఒక పండుగలా జరుపుకోవడం జరుగుతుంది. స్వాముల వారికి చేసినటువంటి ప్రసాదములు గ్రామంలో ప్రతి ఒక్కరికి అందజేయడం ఉత్సవాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిబ్యాంకుల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించిన ప్యాపిలి ఎస్ఐ నాగార్జున





**ప్యాపిలి ప్రజాజ్యోతి మే 12** ఇటీవల జరుగుతున్న బ్యాంకు, ఏటీఎం దొంగతనాల నేపథ్యంలో ప్యాపిలి పట్టణంలోని బ్యాంకర్లతో ప్యాపిలి ఎస్సై నాగార్జున సమావేశం నిర్వహించారు. మంగళవారం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సీఐ వెంకటరామిరెడ్డి నేతృత్వంలో ఎస్సై నాగార్జున మాట్లాడుతూ.. బ్యాంకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేశారు. ఎస్బీఐ, యూనియన్, కీర్తన, ఏపీజీబీ, ముత్తూర్ ఫీన్కో, తదితరుల బ్యాంకు మేనేజర్లతో భద్రత ప్రమాణాలు పాటించాలని సూచించారు. బ్యాంకుల చుట్టుపక్కల సరైన లైటింగ్ సదుపాయం తప్పనిసరిగా ఉండాలని, అన్ని బ్యాంకుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నోటీసులు ఇచ్చినట్లు ఎస్సై తెలిపారు. అలాగే ఏటీఎం కేంద్రాల వద్ద సెక్యూరిటీ సిబ్బంది నియమించడంతో పాటు సెక్యూరిటీ వెహికల్ పార్కింగ్ వంటి భద్రతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. బ్యాంకు మేనేజర్లు తమ పరిధిలో భద్రతా లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. ప్రజల డబ్బు భద్రతకు బ్యాంకులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్సై నాగార్జున పేర్కొన్నారు. ఈ సమావేశంలో

## నూతన రైళ్లను జండా ఊపి ప్రారంభించిన ఎంపీ అంబిక లక్ష్మినారాయణ, గుమ్మలూరు నారాయణస్వామి

**గుంతకల్లు మే 12 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు డివిజన్ రైల్వే స్టేషన్‌లో నూతనంగా మంజూరైన గుంతకల్లు -- మార్కాపురం మరియు గుంతకల్లు -- కడప -- విశాఖపట్నం రెండు రైళ్లను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, డిఆర్ఎమ్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గుంతకల్లు నుండి గుత్తి వరకు రైలు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రైళ్ల మంజూరుకు కృషి చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి అధికారులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కొత్త రైలు సేవల ద్వారా ప్రజలు సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం తో పాటు, ప్రయాణంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ




కార్యక్రమం లో వెంకట శివుడు యాదవ్, జనసేన మణికంఠ, రైల్వే అధికారులు మరియు కుటుంబ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు.......



**చాగలమర్రి , మే 12 (ప్రజాజ్యోతి న్యూస్) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ ఆధ్వర్యములో హనుమాన్ పతాకావిష్కరణ , ఉభయదారులు మదళ్ళపల్లె నాగరాజ్ కుటుంబసభ్యుల ఆధ్వర్యములో శ్రీ పవన పుత్ర హనుమాన్ కు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ ఆధ్వర్యములో పవన పుత్ర హనుమాన్ కు కమిటీ సభ్యులందరూ పంచామృత అభిషేకాలు నిర్వహించి , స్వామి వారు చందనాలంకరణలో దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ ,శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ , ఉపాధ్యక్షులు కామిశెట్టి మధుసూదన్ రావు , బచ్చు సుగుణాకర్ , ఉప కోశాధికారి కామిశెట్టి సుబ్రమణ్యం , కార్యదర్శి బింగుమళ్ళ హరిక్రిష్ణ , ఉపకార్యదర్శులు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు , వదవాసి శివ సుబ్బ చక్రధర్ , కమిటీ సభ్యులు గంగిశెట్టి వాసుదేవయ్య , చాటకొండు దుర్గ ప్రసాద్ , యాగంటి సుబ్రమణ్యం , కామిశెట్టి ప్రసాద్ , మేడా పృథ్వీనాథ్ , బచ్చు శ్రీనివాసులు, జూటూరు ఉదయ్ కుమార్ , చిలంకూరి రామయ్య భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వజ్ర అభయ నవ రూప ఆంజనేయస్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు మే 12(ప్రజాజ్యోతి):** పట్టణంలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా అబ్బాస్ టాకీస్ సమీపంలోని సోగనూరు రోడ్డులో ఉన్న శ్రీశ్రీశ్రీ వజ్ర అభయ నవ రూప ఆంజనేయస్వామి దేవాలయంను ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసి, శ్రీ హనుమంతుని కృపతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, మార్కెట్ యార్డు చైర్మన్, పట్టణ మరియు మండల కమిటీ సభ్యులు, వార్డు నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కిశోర్ బాలికలకు కిశోరి వికాసం అనే అంశం పట్ల అవగాహన..





**కంబదూరు మే 12(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని ఓబుగానిపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం - 1 నందు ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కిశోర్ బాలికలకు కిశోరి వికాసం అనే అంశం పట్ల అవగాహన కల్పించారు.. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ హాజర య్యారు. కిశోర్ దశ కు చేరుకున్న బాలికలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆమె వివరించారు. బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరం అని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులుగా తయారు కావాలని ఆమె బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అరుణ, విజయమ్మ , ఆశా వర్కర్ వనజ , ఆ గ్రామ కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

## బద్వేలులో ఘనంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 12 (ప్రజాజ్యోతి)** బద్వేలు పట్టణంలోని కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తన కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, పల్లా శ్రీనివాసరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పార్టీ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ, ఆయు రారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం టిడిపి ఎద్వేలు టౌన్ టీడీపీ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, మాచుపల్లి కృష్ణారెడ్డి, బిజీవేముల రమణారెడ్డి , బిజీవేముల చంద్రశేఖర్ రెడ్డి,ఓబుల్ రెడ్డి శ్రీనివాసుల రెడ్డి,సిమెంట్ షరీఫ్,గురు ప్రసాద్ ,నవీన్ కుమార్ రెడ్డి, అందురు వెంకట సుబ్బా రెడ్డి, కోటపాటి పెంచ లయ్య, చిన్నప్ప రెడ్డి,నాగిరెడ్డి రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కథలండీ కదిలిరండి..





**ఆదివాసీగిరిజనసంఘం రేలా ఉత్సవాలను జయప్రదం చేయండి!..**

**గిరిజనసంఘం నాయకులు సున్నం రాజులు!..**

**వి.ఆర్.పురం,మే12(ప్రజాజ్యోతిప్రతినిధి)**కథలండి కదలిరండి,ఆదివాసీ గిరిజన సంఘ రేలాఉత్సవాలు ఈనెల 24,25,26,రంపచోడవరంలో జరగబోయే ఉత్సవాలు జయప్రదం చేయండని గిరిజనసంఘం నాయకులు సున్నం రాజులు పిలుపునిచ్చారు. మంగళవారం,చొక్కనపల్లి గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంఘం నాయకులు తోడం రాజు, అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈసమావేశాన్ని ఉద్దేశించి గిరిజనసంఘం సీనియర్ నాయకులు సున్నం రాజులు, మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు దోపిడీకి గురికా బడ్డారని, ఇకనైనామేలుకొని గిరిజనచట్టాలు,గిరిజన హక్కులు కు సాధిం చుకొనుటకు ఏకంఅవ్వాలని ఆయన కోరారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఆదివాసి గిరిజనుల ఆనమాళ్ళు లేకుండా ఈపాలకులు తీరు దిగ్బ్రాంతి కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఐక్యంగా పోరాడేందుకు,ఈ నెల24, 25,26, రంపచో దవరంలో జరగబోయే ఆదివాసి గిరిజన రేలా ఉత్సవాలకు ప్రతీఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజనుల సంప్రదాయాలు వారి,వారి,జీవనశైలిని గుర్తుచేసే విధంగా ఈఉత్సవాలు అంగరంగ వైభవంగా,జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలోని ఆదివాసిగిరిజనులు అంతా ఆరేలా ఉత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన నాయకులు సోయం చినబాబు, చిన్న మట్టపల్లి ఎం.పి.టి.సి పూనెం ప్రదీప్ కుమార్,కారం సుంద రయ్య, మోట్టుం గంగరాజు,స్థానిక నాయకులు గొందిదారయ్య, ఎక్స్ సర్పంచులు పులి ధర్మరాజు,పులి సీతమ్మ, సోడి బుబమ్మ, ఆత్మకూరి కాంతా రావు,పూసం రవి వర్మ,, పిసా కమిటీ,కారం రాజులు, వనం రామకృష్ణ,తొడం సీతారాములు, కెచ్చల భూపతి రెడ్డి,మహిళలు యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అన్నవరం దేవస్థానంలో అక్రమాల ఆరోపణలు





**దళారీ వ్యవస్థ, భద్రతా లోపాలు, అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల ఆందోళన**

**కాకినాడ జిల్లా మే 12 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి అన్నవరం దేవస్థానం ఈ పవిత్ర క్షేత్రంలో దళారీ వ్యవస్థ, ప్రోటోకాల్ దుర్వినియోగం, అధికారుల నిర్లక్ష్యం, భద్రతా వైఫల్యాలు, రాజకీయ అండదండలు వంటి అంశాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తుల ఆరోపణల ప్రకారం, కొందరు సిబ్బంది తమ కుటుంబ సభ్యులు, బంధువుల పేర్లతో బయటి వ్యక్తులను ఉచిత దర్శనాలకు పంపిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. "స్వామివారి హుండీ ఆదాయం తగ్గిపోతుంటే, కొందరి జేబులు మాత్రం నిండుతున్నాయి" అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హుండీ, వ్రత మండపాలు, కాటేజీలు, షాపుల ద్వారా భారీ ఆదాయం వచ్చినప్పటికీ, ఆ నిధులు పూర్తిగా సిబ్బంది జీతాలు మరియు నిర్వహణ ఖర్చులకే పరిమితమవుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దేవస్థానం ఆదాయాన్ని పెంచాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హిందూ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇదిలా ఉంటే, దేవస్థానం పరిసరాల్లో దళారుల కార్యకలాపాలు పెరిగిపోయాయని భక్తులు ఆరోపిస్తున్నారు. "ప్రత్యేక దర్శనం ఇప్పిస్తాం... ఒక్కొక్కరికి ?500 ఇస్తే నేరుగా స్వామివారి దర్శనానికి తీసుకెళ్తాం" అంటూ అమాయక భక్తులను మోసం చేస్తున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా పడమటి రాజగోపురం పరిసరాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లో ఈ వ్యవహారాలు ఎక్కువగా జరుగుతున్నాయని సమాచారం. సామాన్య భక్తులు గంటల తరబడి క్యూల్లో వేచి ఉండాల్సి వస్తుండగా, డబ్బులు తీసుకుని కొందరిని నేరుగా దర్శనానికి తీసుకెళ్తున్నారనే ఆరోపణలు భక్తుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నాయి. కొంతమంది దళారులు రోజుకు నిర్దిష్ట మొత్తాలు చెల్లిస్తూ, కొందరు సిబ్బంది సహకారంతో ఈ వ్యవస్థను కొనసాగిస్తున్నారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దేవస్థానంలో డ్యూటీలో ఉన్న సిబ్బంది మొబైల్ ఫోన్ల వినియోగంపై కూడా భక్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మొబైల్ ఫోన్ల ద్వారానే ప్రోటోకాల్ సెట్టింగులు, ఇన్‌సైడ్ సమాచారం, దళారీ వ్యవస్థ సులభంగా కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు. ఈఓ తనిఖీల సమాచారం ముందుగానే కొందరికి చేరుతుండటంతో, అప్పటి వరకు విధుల్లో కనిపించని సిబ్బంది ఒక్కసారిగా డ్యూటీ ప్రాంతాల్లో ప్రత్యక్షమవుతున్నారని విమర్శలు వస్తున్నాయి. "సామాన్య భక్తుడు మొబైల్ ఫోన్ తీసుకెళ్తే జరిమానా విధిస్తారు. కానీ అధికారులు, సిబ్బంది మాత్రం ఫోన్లతో స్వేచ్ఛగా తిరుగుతున్నారు. సత్యదేవుని సన్నిధిలో కూడా భక్తుడికి ఒక న్యాయం, అధికారులకు మరో న్యాయమా?" అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు. దేవస్థానం భద్రతా వ్యవస్థ పనితీరుపైనా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన ఆలయ మార్గాల్లో సరైన తనిఖీలు జరగడం లేదని, భద్రతా ప్రమాణాలు సడలిపోయాయని భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి నెలా సుమారు ?92 లక్షలు సెక్యూరిటీ విభాగంపై ఖర్చు చేస్తున్నప్పటికీ, భక్తులకు కనిపించే స్థాయిలో భద్రతా వ్యవస్థ పనిచేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. "స్పెషల్ సెక్యూరిటీ ఆఫీసర్‌కు భారీ వేతనం చెల్లిస్తున్నప్పటికీ, ప్రధాన మార్గాల్లో కఠిన తనిఖీలు ఎందుకు జరగడం లేదు?" అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇక దేవస్థానంలోని కొందరు అధికారులకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే చర్చలు కూడా సిబ్బంది వర్గాల్లో వినిపిస్తున్నాయని సమాచారం. ఆరోపణలు వచ్చినప్పటికీ, వారి మీద చర్యలు తీసుకోవడం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని విజిలెన్స్ అధికారులతో ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని భక్తులు, హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భక్తుల ప్రధాన డిమాండ్లు: దేవస్థానం వ్యవహారాలపై హై లెవెల్ విజిలెన్స్ విచారణ దళారీ వ్యవస్థపై క్రిమినల్ కేసులు డ్యూటీలో మొబైల్ ఫోన్లపై పూర్తి నిషేధం సెక్యూరిటీ వ్యవస్థపై ప్రత్యేక ఆడిట్ ప్రధాన ఆలయ మార్గాల్లో కఠిన తనిఖీలు పడమటి రాజగోపురం, పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా జజుఎ ఆధారంగా అధికారుల విధుల పర్యవేక్షణ ప్రోటోకాల్ దర్శనాలకు అధికారిక లెటర్ విధానం రాజకీయ అండదండలపై విచారణ తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీశైలం దేవస్థానం తరహాలో పారదర్శక విధానాల అమలు భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, "సత్యదేవుని ఆలయంలోనే అక్రమాలు, రాజకీయ ప్రభావం, దళారీ వ్యవస్థ కొనసాగితే భక్తుల విశ్వాసం దెబ్బతింటుంది. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉండాలి గానీ దందాల కేంద్రాలుగా మారకూడదు" అని హెచ్చరిస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖలు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు మరియు హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# బ్రహ్మంగారి మఠం లో పలు చోట్ల వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్లు చోరీ

**లబోదిబో మంటున్న రైతన్నలు**

**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి మే 12** మండలంలో సోమిరెడ్డి పల్లె సచివాలయం 2,చౌదరి వారి పల్లె గ్రామంలో సోమవారం రాత్రి ఐదు మంది రైతుల కేబుల్ వైర్లు చోరీ. ఒక్కో మోటర్ వద్ద 40 నుండి 50 మీటర్ల కేబుల్ వైరును కత్తిరించి తీసుకెళ్ళిన దొంగలు. మీటర్ 200 చొప్పున ధర పలుకుతున్నడంతో ఒక్కో రైతు మోటర్కు ఏడు నుండి ఎనిమిది వేల రూపాయల కేబుల్ కొనాల్సి వస్తుంది. కేబుల్ వైర్లు కట్ చేసుకుని వెళ్లడంతో మోటర్ ను ఎత్తి అనంతరం



దించే ఖర్చులతో సతమతమవుతున్న రైతులు పంటలు సరిగా పండక పోవడం వల్ల నష్టాలతో సతమవుతున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరిగి రైతులకు ఇలాంటి నష్టాలు జరగడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున ఇకపై ఇలాంటి సంఘటనలు ˊగకుండా. పోలీసులు కేబుల్ వైర్ల దొంగలపై నిఘా ఉంచి దొంగతనాలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

## వేదావతి ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించాలి

**భారత కమ్యూనిస్ట్ పార్టీ (సి పి ఐ)**

**మే 14న ఆలూరులో రౌండ్ టేబుల్ సమావేశం**



**హోళగుంద, మే 12, ప్రజా జ్యోతి న్యూస్ -** వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కీలకమైన వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించి, పనులు ప్రారంభించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సి పి ఐ) పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సి పి ఐ కర్నూలు జిల్లా సమితి నాయకులు మాట్లాడుతూ, ఆలూరు ప్రాంత సాగునీరు మరియు త్రాగునీటి కష్టాలు తీరాలంటే వేదవతి ప్రాజెక్టు పూర్తి కావడం అత్యవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ నిధులు కేటాయించకపోవడం వల్ల ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా క్షేమం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన సమయం వచ్చిందని, ఈ నెల 14 న ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని ఉమా కళ్యాణ మండపం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కీలక సమావేశంలో సి పి ఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ పాల్గొని ప్రసంగించనున్నారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు రైతులు అధిక సంఖ్యలో హాజరై తమ అమూల్యమైన సూచనలు ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పెద్దహ్యాట మారెప్ప, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కొత్తపల్లి గిడ్డయ్య,రైతు సంఘం నాయకులు లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో రామాపురం విద్యార్థినీల ప్రతిభ 22 మందికి సన్మానం



**రామాపురం మే 12 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీలు ప్రతిభ చాటారు. మండలంలోని 6 హైస్కూల్స్‌తో పాటు ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో 500 మార్కులకు పైగా సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన మొత్తం 22 మంది విద్యార్థినీలను మంగళవారం రామాపురం మండల రిసోర్స్ సెంటర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సీడీపీవో ఎస్. జహరాభి అధ్యక్షత వహించారు. విద్యార్థినీలకు డాక్యుమెంటేషన్ ఫైల్స్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీడీపీవో ఎస్. జహరాభి మాట్లాడుతూ, మే 1 నుంచి జూన్ 9 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కిశోర బాలబాలికల్లో ఆత్మవిశ్వాసం, జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు ఈ శిబిరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాశాఖాధికారులు సి. రామకృష్ణుడు, పి. జయచంద్ర మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి మార్కులు కీలకమని అన్నారు. పదో తరగతి అనంతరం ఆసక్తి ఉన్న గ్రూపులను ఎంపిక చేసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు బి. సుజాత రెడ్డి, వై. అరుణ కుమారి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో రామాపురం విద్యార్థినీల ప్రతిభ 22 మందికి సన్మానం




**రామాపురం మే 12 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీలు ప్రతిభ చాటారు. మండలంలోని 6 హైస్కూల్స్‌తో పాటు ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో 500 మార్కులకు పైగా సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన మొత్తం 22 మంది విద్యార్థినీలను మంగళవారం రామాపురం మండల రిసోర్స్ సెంటర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సీడీపీవో ఎస్. జహరాభి అధ్యక్షత వహించారు. విద్యార్థినీలకు డాక్యుమెంటేషన్ ఫైల్స్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీడీపీవో ఎస్. జహరాభి మాట్లాడుతూ, మే 1 నుంచి జూన్ 9 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కిశోర బాలబాలికల్లో ఆత్మవిశ్వాసం, జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు ఈ శిబిరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాశాఖాధికారులు సి. రామకృష్ణుడు, పి. జయచంద్ర మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి మార్కులు కీలకమని అన్నారు. పదో తరగతి అనంతరం ఆసక్తి ఉన్న గ్రూపులను ఎంపిక చేసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు బి. సుజాత రెడ్డి, వై. అరుణ కుమారి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం అభివృద్ధియే కూటమి ప్రభుత్వ లక్ష్యం




మంత్రి ఫరూక్. పాలకొల్లులో మంత్రి

**నిమ్మలకు మంత్రి ఫరూక్ ప్రశంసల జల్లు.**

**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం మే 12.** రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ వర్గాల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ ఫరూక్ తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలో పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో రూ 2.59 కోట్లుతో బ్రిడ్జిలు, రోడ్డు పనులకు రాష్ట్ర మంత్రులు మహమ్మద్ ఫరూక్, నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎంఏ షరీఫ్ లు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. అనంతరం జిన్నూరు గ్రామం నుంచి పాలకొల్లు లోని ముస్లిం షాది ఖానా వరకు కూటమి పార్టీ శ్రేణులతో కలిసి మంత్రులు ఫరూక్, నిమ్మల, షరీఫ్ లు మోటార్ సైకిల్ నడుపుతూ భారీ ర్యాలీగా వచ్చారు. పాలకొల్లు 27వ వార్డులో రూ 1.93 కోట్లతో కమ్యూనిటీ భవన ముస్లిం షాది ఖానా భవన నిర్మాణ పనులకు మంత్రి నిమ్మల పరూక్, షరీఫ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. మొత్తంగా రూ 4.52 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాలతో పార్టీ శ్రేణుల్లో సందడి, నూతన ఉత్సాహం చోటు చేసుకుంది. షాదీ ఖానా వద్ద జరిగిన బహిరంగ సభకు మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. ఫరూక్, షరీఫ్ లను గజమాలవేసి శాలువా కప్పి మంత్రి నిమ్మల ఘనంగా సన్మానించారు. సభలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మన ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతిని కేవలం హామీలతో కాదు, స్పష్టమైన కార్యాచరణతో ముందుకు తీసుకువెళ్తుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ. 3766 కోట్లు మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేయడం ద్వారా మా చిత్తశుద్ధిని నిరూపించామన్నారు. మైనార్టీ వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు లు అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు అమలు జరిపారు అన్నారు. మంత్రి నిమ్మల గురించి ప్రస్తావిస్తూ రామానాయుడు ఒక బ్రాండ్ వంటి వారిని, ఏ కార్యక్రమం తలపెట్టినా వినూత్నంగా ఉంటుందని స్మశానంలో సైతం మంచం వేసుకొని పడుకుంటారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలకు వచ్చినప్పుడు మంత్రి నిమ్మల ప్రజలతో కలిసిన తీరు, మాట్లాడిన విధానాన్ని ఆసక్తిగా గమనించానని అప్పటినుండి నిమ్మల ను పూర్తి పరిజ్ఞానం గల పొలిటిషన్ గా తెలుసుకున్నానని పేర్కొన్నారు. ఇటువంటి నిమ్మల మీకు మంత్రి కావటం ఎనలేని అభివృద్ధి చెయ్యటం నియోజకవర్గం ప్రజల అదృష్టం అని పరూక్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారులు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ 1983 వరకు హైదరాబాద్ పాతబస్తీలో మత ఘర్షణలు ఉండేవని, ఆ తర్వాత ఆవిర్భవించిన తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత ఘర్షణ లేకుండా ఎన్టీఆర్, చంద్రబాబులు కాపాడారన్నారు. మైనార్టీ వర్గీయులకు మేలు జరిగిందంటే టిడిపి ప్రభుత్వంలో మాత్రమేనన్నారు. తొలి సారిగా టీడీపీ హయాంలో 1985లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందన్నారు. మైనార్టీలకు ఎటువంటి మేలు చేయకపోగా దగా మోసం చేసింది మాత్రం వైసిపి ప్రభుత్వం లోనే అన్నారు. మైనార్టీ వర్గీల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించుకొచ్చారు. మంత్రి రామానాయుడు గురించి మాట్లాడుతూ మీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండడం నియోజకవర్గ ప్రజలకే కాదు రాష్ట్ర ప్రజలకు అదృష్టం అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై కష్టాలు, అవసరాలు తెలుసుకునే నిమ్మల రాజకీయాల్లో రాణించడం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఇటీవల యువనేత,మంత్రి నారా లోకేష్ సారధ్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రిగా, శాసనసభ్యునిగా, అన్ని విషయాల్లో నిమ్మలదే ఎప్పటికీ మొదటి స్థానం అని, ఆయన స్థానం కోసం పోటి పడకుండా రెండు నుంచి పోటీ పడాలని చెప్పారని గుర్తు చేశారు. నిమ్మల ఏ పనైనా అంకితభావంతో పూర్తి చేస్తారని, ఆయన ప్రజలు కార్యకర్తల మనసుల్లో నిలిచిపోతారన్నారు. పాలకొల్లులో వైసీపీకి అభ్యర్థి దొరకడమే కష్టమని, మరో 30 ఏళ్ల వరకు నిమ్మలదే స్థానమని షరీఫ్ అన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 6090 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించడం ద్వారా మైనార్టీల అభివృద్ధిపై ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీ వర్గాలకు సరైన సంక్షేమం, అభివృద్ధి జరగలేదని విమర్శించిన మంత్రి, ఆ సమయంలో జరిగిన ఘటనలు ముస్లిం వర్గీయులు ఇంకా మర్చిపోలేదన్నారు. మూడు...

# మహిళా సంఘాలకు ఆర్థిక అవగాహన సదస్సు

--మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి.

--స్త్రీనిధి రుణాలతో మహిళలు స్వయం ఉపాధి సాధించాలి.

--మహిళా సంఘాల అభివృద్ధికి రూ.3 కోట్ల స్త్రీనిధి రుణాలు ఎంపీటీసీ వెంకటరమణ.

**మోతిగూడెం ప్రజాజ్యోతి మే 12 :** పోలవరం జిల్లా, బొడ్డగండి పంచాయతీ పరిధిలోని డొంకరాయిల గ్రామంలో రెండు వీఓల పరిధిలో మహిళా సంఘాల సభ్యులకు స్త్రీనిధి ఆధ్వర్యంలో వివిధ రకాల జీవనోపాధి, వినియోగ రుణాల వినియోగం, ప్రభుత్వ ఆర్థికాభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వెలుగు సీసీ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ కరకా వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనలో స్వయం సహాయక సంఘాల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న జీవనోపాధి రుణాలు, బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి, సీఐఎఫ్ వంటి పథకాలను సద్వినియోగం చేసుకుంటే కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. బొడ్డగండి గ్రామపంచాయతీకి స్త్రీనిధి ద్వారా దాదాపు రూ.3 కోట్లు మంజూరయ్యాయని, మహిళలు రుణాలు తీసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. వ్యవసాయం, పశుపోషణ, కుట్టు యంత్రాలు, చిన్న వ్యాపారాలు, ఆహార పదార్థాల తయారీ రంగాల్లో మహిళలు రుణాలను వినియోగించి స్వయం ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని తెలిపారు. రుణాలను సకాలం లో చెల్లిస్తే భవిష్యత్తులో మరింత పెద్ద మొత్తంలో రుణాలు పొందే అవకాశాలు ఉంటాయని చెప్పారు.వినియోగ రుణాలను కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, అత్యవసర పరిస్థితులకే వినియోగించాలని సూచించారు. మహిళలు ఆర్థిక అవగాహన పెంపొందించుకుని కుటుంబాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఆర్ఎస్ఎస్ రాజు, పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్ రఘుబాబు, మహిళా సంఘాల సభ్యులు, వీఓ ప్రతినిధులు, వీఓఏలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో జనగణన ప్రక్రియ శరవేగంగా

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** కొనసాగుతోంది. నియోజకవర్గ పరిధిలోని స్వర్ణ గ్రామ పంచాయతీలో బూత్ లెవెల్ అధికారులు బీఎల్వోలు ప్రతి ఇంటిని సందర్శిస్తూ జనాభా లెక్కల సేకరణను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. ఆధునిక డిజిటల్ పరికరాల సహాయంతో వివరాలను నమోదు చేస్తూ ప్రక్రియను పారదర్శకంగా కొనసాగిస్తున్నారు. జనగణన ప్రాధాన్యతను గుర్తించిన గ్రామ ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందిస్తూ ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తున్నారు. నిర్దేశిత గడువులోగా జనగణన ప్రక్రియను పూర్తి చేయడానికి అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పర్యవేక్షణ అధికారుల సమక్షంలో బూత్ లెవెల్



అధికారులు గ్రామాల్లో విస్తృ తంగా పర్యటిస్తూ జనగణన కార్య క్రమాన్ని సమర్థవం తంగా కొనసాగిస్తున్నారు.

## పంటల పోషణ లో ఎరువులు సమతుల్యంగా వాడటంపై అవగాహన

**- స్థూల, సూక్ష్మ పోషకాల సమతుల్యతతో అధిక**



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** రైతులు తమ పొలాల్లో పండించే పంటలకు అవసరమైన స్థూల, సూక్ష్మ పోషకాలను సమతుల్యంగా వినియోగించడం ద్వారా పంటలు సమృద్ధిగా పండి అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి ఎం శ్రీనివాస బాబు లోలుగు గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. పంటల అవసరాలకు అనుగుణంగా ఎరువులను సరైన మోతాదులో వాడటం వల్ల ఉత్పత్తి ఖర్చులు తగ్గడంతో పాటు నేల సారవంతత కూడా మెరుగుపడుతుందని తెలిపారు. రసాయనిక ఎరువుల వినియోగం పంటల దిగుబడి పై ప్రతికూల ప్రభావం చూపుతుందని ,సమతుల్య పోషకాల వినియోగం ద్వారా రైతులు మంచి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. రైతులు నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగాన్ని చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు ఏ.పి.ఎ.ఐ.ఏం.ఎస్ యాప్ వినియోగం పై వివరించారు. ఈ యాప్ ద్వారా రైతులు వ్యవసాయానికి సంబంధించిన పలు సేవలను సులభంగా పొందవచ్చునని ,పంటల వివరాలు నమోదు చేయడం ,ప్రభుత్వ పథకాల సమాచారం వంటి సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వి. ఎ. ఎ దివ్య , గ్రామ పెద్దలు కామరాజు , శ్రీరాములు నాయుడు , సోమేశ్వర రావు ,రైతులు పాల్గొన్నారు.

## బినామీలు అంటే సహించేది లేదు

**- చింతాడ రవికుమార్ పై గోరింట సర్పంచ్ ప్రతినిధి ఫైర్**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక వైసిపి ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జి చింతాడ రవికుమార్ తప్పుడు ఆరోపణలు చేయడం తగదని పొందూరు మండలం గోరింట సర్పంచ్ ప్రతినిధి చింతాడ వాసుదేవ రావు మండిపడ్డారు. బినామీ అంటూ ఆరోపిస్తున్న చింతాడ చేస్తున్న వాఖ్యలను ఖండిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. 1996 సంవత్సరం నుండి కాంట్రాక్టు పనులు చేస్తూ ప్రతీ ఏటా ఐటీ రిటన్స్ కడుతున్నానని నేను ఎవరికి బినామీనో తేల్చి చెప్పాలని ప్రశ్నించారు. గత ఏడాది సుమారు 30 లక్షల వరకు ఐటీ రిటన్స్ చెల్లించడం జరిగిందని ,కాంట్రాక్టు పనులు దారా సుమారు 160 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నానని అన్నారు. క్రషర్ ద్వారా 50 మందికి ఉపాధి కల్పిస్తున్నానని చింతాడ ఎంతమందికి ఉపాధి కల్పిస్తున్నారో , ఏమి చేయకుండా ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించావో చెప్పాలని ప్రశ్నించారు. చింతాడ రవికుమార్ ఎవరికి బినామీ కానప్పుడు ఆస్తులు ఎలా సంపాదించారో ,ఎక్కడి నుండి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. నా దగ్గర ఉన్న ఆధారాలతో నేను వస్తానని ,నీ దగ్గర ఉన్న ఆధారాలతో బహిరంగ చర్చకు చింతాడ సిద్ధమా అని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి కూటమి నాయకులపైన బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు.

## పోల్లూరులో హనుమాన్ జయంతి వైభవం

**--తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహణ.**

**--భక్తిశ్రద్ధల మధ్య పోల్లూరులో ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు.**

**--అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ.**



**మోతిగూడెం ప్రజాజ్యోతి మే 12 :** హనుమాన్ జయంతి సందర్భంగా మోతుగూడెం పంచాయతీ పరిధిలోని పోల్లూరు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు బటర్ మిల్క్ (మజ్జిగ) పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు సతీష్ కుమార్, పేపకాయల శ్రీను, ఎం.ఆర్.వి. రమణ, నాని, సిహెచ్. రమేష్, చంటి తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాలలో సహకరించారు. గ్రామ ప్రజలు స్వామివారి ఆశీస్సులతో గ్రామానికి సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు.

## వేసవి విజ్ఞాన శిభిరంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



పాలకొల్లు. ప్రజాజ్యోతి. మే 12. జిన్నూరు శాఖా గ్రంధాల యంలోవి ద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో మంగళవారం చిత్రలేఖనం పోటీలు నిర్వ హించారు. అనంతరం పోడూరు ఐసిడిఎస్ సూపర్ వైజర్ కే మోహన రాణి విద్యార్థులకు నా అవసరాలు, మన సవాళ్లు అను కిశోర వికాసం అంశం పై వివరించారు. తాళాబత్తుల వీర భద్ర కుమారి విద్యార్థులకు క్రాఫ్ట్ వర్క్ లో భాగంగా వేస్ట్ కవర్స్ తో బ్యాగ్స్ తయారు చేయడం నేర్పారు. బండారు వెంకటరమణ విద్యార్థులచే నీతి కథలు చదివించి అందులోని నీతిని వివరించారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయం- అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీ పెన్మత్స సూర్యనారాయణ రాజు(సూరిబాబు) ఉపాధ్యక్షులు బూడి కృష్ణ మట్టపర్రు నీటి సంఘం డైరెక్టర్ కోసూరి వెంకట నరసింహారాజు(రాజా) గ్రంథ పాలకురాలు బత్తుల జోగారత్నం పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల పై వాస్తవాలు మాట్లాడండి ప్రతిపక్షంలో హోదాగా ఉండండి

**రాష్ట్ర మాజీ మంత్రి కాకాణికి**

**.... టిడిపి నాయకులు కొత్తపల్లి సూచన.**



**ముత్తుకూరు, మే 12 (ప్రజా జ్యోతి)** బ్రహ్మ దేవి గ్రామపంచాయతీలో ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి వాస్తవాలు మాట్లాడుతూ ప్రతిపక్షంలో హోదాగా ఉండాలని తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ సూచన చేశారు. మంగళవారం ఆయన బ్రహ్మదేవి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మాట్లాడారు. ఇటీవల జగనన్న లేఔట్ ప్రాంతంలో రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి పర్యటించి గిరిజనుల ఇళ్ల స్థలాల విషయంలో స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై విమర్శలు చేయడం ఎంతవరకు న్యాయమని అన్నారు. టిడిపి ప్రభుత్వ పరిపాలనలో ఇళ్ల స్థలాలు ఇచ్చామని తదుపరి ప్రభుత్వం మారిన తర్వాత పేదలకు ఇవ్వాల్సిన ఇళ్ల స్థలాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుచరులకు ఇచ్చిన ఘనత రాష్ట్ర మాజీ మంత్రి కాకానణికి ఉందని పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి గౌరవాధ్యక్షులు కొత్తపల్లి విమర్శించారు. మునిగిపోయే ప్రాంతంలో గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన సందర్భాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నాయన్నారు. కాలనీవాసులు ముంపుకు గురి కాకుండా 90 లక్షల సిఎస్ఆర్ నిధులతో రక్షణ కూడా నిర్మాణం చేస్తున్నామని ఈ అభివృద్ధి పనులు నిలిపివేయాలా అంటూ రాష్ట్ర మాజీ మంత్రి కాకాణిని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి నూటికి నూరు శాతం గిరిజనుల పక్షపాతి అని ఆయనపై చేసిన విమర్శలను తాము ఖండిస్తున్నట్లు కొత్తపల్లి ఈ సందర్భంగా మీడియాతో అన్నారు. ఈదుల వారి పాలెం లేఔట్ లో జరిగిన అవినీతి అక్రమాలు చాలా జరిగినట్లు కొత్తపల్లి ఆరోపించారు. అప్పట్లో భూములు కొనుగోలు విషయంలో చోటుచేసుకున్న వాస్తవ విషయాలను పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని కొత్తపల్లి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు శర్మ, పార్టీ నాయకులు పి దయాకర్ రెడ్డి, బొబ్బేపల్లి అంకయ్య, దాసరి శ్రీనివాసులు, దాసరి సుధాకర్, షేక్ బాబు, మన్నేపల్లి మణి , దువ్వూరు ప్రభాకర్ రెడ్డి, చింత సుబ్బరామిరెడ్డి, మారు బోయిన వెంకట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గోశాల నిర్మాణానికి వాడ తిరుపతిరావు భారీ విరాళం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం,పాతపట్నం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గోశాల నిర్మాణ పూర్తి ఖర్చును ప్రముఖ హాస్పిటల్ అయిన కార్తికేయ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ వాడ తిరుపతిరావు ఈ నిర్మాణానికి అయ్యే మొత్తం వ్యయాన్ని విరాళంగా అందజేస్తామని ప్రకటించారు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మామిడి గోవిందరావు నేతృత్వంలో నియోజకవర్గంలో శరవేగంగా జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము ఈ సేవా కార్యక్రమానికి స్వచ్ఛందంగా తమవంతుగా ముందుకు వచ్చినట్లు తిరుపతిరావు స్పష్టం చేశారు ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసి రావు ఒక ప్రకటనలో అధికారికంగా తెలియజేశారు అమ్మవారి ఆలయ అభివృద్ధికి, గోసంరక్షణకు ఇంతటి భారీ విరాళం ప్రకటించిన వాడ తిరుపతిరావు కి ఆలయ కమిటీ తరపున,భక్తుల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,అలాగే ఆలయ అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని చైర్మన్ సన్యాసిరావు కోరారు.

# శ్రేయ మిశ్రా నృత్యప్రదర్శన



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.** శ్రేయ నృత్య ప్రదర్శన.. పాతపట్నం జర్నలిస్ట్ కాలనీకి శ్రేయ మిశ్రా కూచిపూడి నృత్య ప్రదర్శన అనకాపల్లి నూకాంబిక అమ్మవారి సన్నిధిలో ఆదివారం రాత్రి జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పండుగలలో భాగంగా నూకాంబిక ఉత్సవాల కమిటీ వారి ఆహ్వానం మేరకు ఉషోదయ కూచిపూడి కళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. శ్రేయ ప్రదర్శించిన అన్నపూర్ణాదేవి కూచిపూడి నృత్యానికి విశేష స్పందన లభించింది. వేలాది భక్తులు యావన్మంది కూచిపూడి నృత్య ప్రదర్శన తిలకించారు. ఆధ్యాంతం భక్తుల కరతాల ధ్వనులతో కార్యక్రమం ముగిసింది. నూకాంబిక దేవాలయ ఉప కార్య నిర్వహణ అధికారి శ్రీకాంత్ కళాకారులను అభినందించి ప్రశంస పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో నాట్యాచార్యులు అర్చన ఉషశ్రీ, సారికలు పాల్గొన్నారు.

# ప్రవేట్ కార్పొరేట విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలి

**ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి**

**గుర్తింపు లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి**

**నిద్ర మత్తులో విద్యాశాఖ అధికారులు**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ షాబీర్ భాష డిమాండ్**



**ఎమ్మిగనూరు మే 12(ప్రజా జ్యోతి):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పట్టణ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయం లో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు గఫూర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ షాబీర్ భాష ముఖ్య ఆహ్వానితులుగా హాజరు కావడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ షాబీర్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి జీవో నెంబర్ ఒకటి 1కి వ్యతిరేకంగా పట్టణంలో ఫ్లెక్సీలు, ఓర్డింగ్ బోర్డులు పెట్టి తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తున్న ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ దోపిడిని అరికట్టాలి పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమంగా ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ప్రచారాలు నిర్వహించకూడదని నిబంధన ఉన్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి తమ విద్యా సంస్థల యొక్క ర్యాంకుల ప్రచారాలు నిర్వహిస్తూ పెద్దపెద్ద ఫ్లెక్సీలు, బోర్డింగ్ బోర్డులు పెట్టి ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నాయి. అడ్మిషన్ల పేరుతో భారీగా ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తు అక్షరాలతో లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కొన్ని విద్యా సంస్థలు అయితే ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేకున్నా ముందస్తు అడ్మిషన్లు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నారు మరోవైపు పెద్ద పెద్ద ప్రచార బోర్డులు పెట్టి, ప్రధాన కూడలిలలో పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో ప్రచారాలు నిర్వహిస్తూ పిఆర్వోలను విద్యార్థుల ఇండ్లకు పంపించి అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు ప్రభుత్వా నియమ నిబంధనలు ఉల్లంఘించి ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లు చేస్తున్నప్పటికీ మంత్రాలయంలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు నిదర్శనం అన్నారు విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు వాళ్లకిష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారన్నారు , ఇప్పటికైనా ప్రభుత్వ నియామ నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ గుర్తింపు లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హాజీ, శివ, వీరేష్ , చరణ్, గౌతమ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం

ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి



**మే 12 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని గంగుల నారాయణపల్లి గ్రామంలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ అధికారులు గ్రామాన్ని సందర్శించి మహిళలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి అనే అంశాలపై వివరించారు. అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమల్లోకి తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామ ప్రజలు పోలీసుల చర్యలను అభినందిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గ్రామాల్లో మరింత నిర్వహించాలని కోరారు.

# గజ్జెనపూడిలో కిశోరి వికాసం సమ్మర్ సెషన్-4 విజయవంతం





**--బాలల రక్షణపై అవగాహన కల్పించిన సిడిపివో పద్మావతి**

**కాకినాడ జిల్లా మే 12(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం గజ్జెనపూడి గ్రామంలో "కిశోరి వికాసం సమ్మర్ సెషన్--4" కార్యక్రమం "నా అవసరాలు మరియు మన సవాళ్లు" అనే థీమ్‌తో సిడిపివో పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా బాలల రక్షణ, కిశోర బాలికల హక్కులు, అలాగే రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు. బాలికలు స్వేచ్ఛగా మాట్లాడేందుకు "ఇక్కడ చెప్పేది గోప్యం" అనే నిబంధనతో సురక్షిత వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. "నా రోజు" యాక్టివిటీలో బాలికలు తమ దైనందిన జీవనశైలిని చిత్రాలు మరియు రచనల రూపంలో వ్యక్తపరిచారు. అనంతరం "నాకు అవసరం -- నాకు ఇబ్బంది" కార్యక్రమంలో విద్య, ఆరోగ్యం, భద్రత, కుటుంబ సంబంధిత సమస్యలను గుర్తించి వర్గీకరించారు. ఈ సందర్భంగా సిడిపివో పద్మావతి మాట్లాడుతూ, ప్రతి బాలిక తన సమస్యలను ధైర్యంగా వ్యక్తపరచాలని, దాచిపెట్టకుండా చెప్పడం ద్వారానే పరిష్కారం సాధ్యమవుతుందని సూచించారు. సెషన్ చివరలో ప్రధాన సమస్యలపై సమీక్ష నిర్వహించి తదుపరి చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దాకారపు కృష్ణ,వైద్య ఆరోగ్య సిబ్బంది నర్సియమ్మ,రుతు, క్రాంతి,కిరణ్ బేబి,అప్పలనర్స,నాగసత్య,హేమలత, పార్వతి లోవలక్ష్మి,శివ సంధ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భజన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింపు

ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి



**మే 12 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని దొమ్మరనంద్యాల గ్రామం శివారెడ్డి కాలనీలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని పోలీసు అధికా రులు సంద ర్శించారు. ఆల యంలో నిర్వహి స్తున్న భజన కార్యక్రమం ప్రశాంత వాతా వరణంలో కొనసాగుతున్నట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడిన అధికారులు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గ్రామ ప్రజలు సహకరించాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటుండగా, కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ప్రశాంతంగా కొనసాగుతోంది.

# జిల్లాలో చేపట్టిన జలధార పనులు, సాగునీటి వనరులు, ఉద్యాన పంటలపై ప్రత్యేక దృష్టితో వేగవంతంగా పనులు పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ క్షేత్రస్థాయి పర్యటన





**పీలేరు, మే 12 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా అభివృద్ధి, రైతాంగ సంక్షేమం, సాగునీటి వనరుల బలోపేతం లక్ష్యంగా చేపట్టిన పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.ఇరిగేషన్, డ్వామా, ఉద్యానవన, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి మంగళవారం పీలేరు నియోజకవర్గంలో విస్తృతంగా క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.జలధార--జలహారతి పనుల పరిశీలనపీలేరు మండలం రేగల్లు పంచాయతీ కమ్మపల్లి వద్ద ఉన్న గొలుసుకట్టు చెరువులకు సంబంధించిన అమ్మ చెరువు బోడిగుట్ట నుంచి వచ్చే ఫీడర్ ఛానల్ ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ గొలుసుకట్టు చెరువుల ద్వారా దాదాపు ఆరు చెరువులు నిండే అవకాశముందని అధికారులు వివరించారు.అలాగే బాలంవారిపల్లి పంచాయతీ గుర్రంవారిపల్లె వద్ద కొత్తనకుంట నుంచి సెట్టిగుంటకు వచ్చే ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించి, పనులు నాణ్యతతో, నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అగ్రహారం చెరువుకు అభివృద్ధి చర్యలుఅగ్రహారం గ్రామంలో ఉన్న చెరువును కలెక్టర్ పరిశీలించారు. చెరువు అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.అడవిపల్లి రిజర్వాయర్ పరిశీలనతదుపరి కె.వి.పల్లి మండలంలోని అడవిపల్లి రిజర్వాయర్‌ను కలెక్టర్ సందర్శించారు. పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో హెచ్ఎన్ఎస్ఎస్ పనులు పూర్తి చేయడానికి అవసరమైన కార్యాచరణను ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.మామిడి, టమాటా తోటల పరిశీలనపీలేరు మండలం రేగల్లు గ్రామపంచాయతీ పరిధిలో రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటలను కలెక్టర్ పరిశీలించారు. రైతు శ్రీకాంత్ రెడ్డి సాగు చేస్తున్న 15 ఎకరాల మామిడి తోటను సందర్శించి, పండ్ల రక్షణ కోసం ఏర్పాటు చేసిన కవర్లను పరిశీలించారు. దిగుబడి, మార్కెట్ ధరలు, సాగు పరిస్థితులపై రైతుతో మాట్లాడారు. ఇతర రైతులు కూడా ఈ విధానాన్ని అనుసరించేలా అవగాహన కల్పించాలని ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు.అనంతరం రైతు కుమార్ నాయుడు సాగు చేస్తున్న టమాటా తోటను పరిశీలించి, పంట యాజమాన్యం, చీడపీడల నివారణ, ఎరువుల వినియోగం, దిగుబడి అంశాలపై వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.ఆధునిక సాగు పద్ధతులు అనుసరించాలిఈ సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూరైతులు ఆధునిక సాగు విధానాలు, సేంద్రీయ ఎరువుల వినియోగం, డ్రిప్ ఇరిగేషన్ వంటి నీటి పొదుపు పద్ధతులను అనుసరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ, పంటల బీమా, ఉద్యాన అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకొని అధిక ఆదాయం పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ విటల్ ప్రసాద్, రిటైర్డ్ ఎస్ఈ వెంకటరామయ్య, డ్వామా పీడీ వెంకటరత్నం, ఉద్యానవన శాఖ అధికారి సుభాషిణి, డీపీఓ రాధమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులలో ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు

**- విద్యా ప్రణాళిక షెడ్యూల్ ను వాయిదా వేయండి.**

**- యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విమర్శ.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 12 (ప్రజాజ్యోతి)** విద్యా ప్రణాళిక రూపకల్పన పేరుతో, ఫెయిల్ అయిన పదవ తరగతి విద్యార్థులకు రెమిడీయల్ తరగతుల పేరుతో వేసవి సెలవులలో ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం తగదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు విమర్శించారు. మంగళవారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్లో ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవులు మొదలైనప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల సెలవులను హరిస్తూ ఏదో ఒక రకంగా ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు క్లాసులు నిర్వహించాలని ఆదేశాలిచ్చారని, మరోవైపు వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల, ఆవాస ప్రాంతం, క్లస్టర్, మండల స్థాయి విద్యా ప్రణాళికలను వెంటనే రూపొందించాలని షెడ్యూల్ జారీ చేశారన్నారు. మే 11వ తేదీ పాఠశాల స్థాయి ఆవాస ప్రాంత ప్రణాళికలు రూపొందించాలని, 12వ తేదీ గ్రామసభలు నిర్వహించాలని, 13వ తేది గ్రామపంచాయతీ పరిధిలో ప్రణాళికలు ఆమోదింప చేసుకోవాలని,14వ తేది క్లస్టర్ స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని, 15 వ తేదీ మండల స్థాయిలో విద్యా ప్రణాళికలు రూపొందించాలని, 16వ తేదీ మండల స్థాయిలో రూపొందించిన ప్రణాళికలో జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారని వారు పేర్కొన్నారు. విద్యాశాఖ వెకేషన్ డిపార్ట్మెంట్ అని, అయితే కొంతకాలంగా విద్యాశాఖ అధికారులు విద్యాశాఖను వెకేషన్ డిపార్ట్మెంట్ అనే విషయాన్ని మరిచినట్టు ఉన్నారని వారు విమర్శించారు. గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ మాసంలోనే రూపొందించాల్సిన విద్యా ప్రణాళికలను, అప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు వేసవి సెలవులలో రూపొం దించాలనడం పనిగట్టుకొని ఉపా ధ్యాయులను వేధించడమేనని వారు ఆరోపించారు. వేసవి సెల వులలో ఉపాధ్యాయులు సొంత గ్రామాలకు వెళ్లడం, వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు వెళ్లడం, సుదూర ప్రాంతాలకు ప్రయాణాలు పెట్టుకోవడం సహజమన్నారు. అలాంటి సందర్భంలో అకస్మాత్తుగా విద్యా ప్రణాళికలను రూపొందించే షెడ్యూల్ ను విడుదల చేసి అమలు చేయాలనడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖ జారీచేసిన ఈ షెడ్యూల్ ను తక్షణమే ఉపసంహరించుకొని జూన్ మాసంలో నిర్వహించే విధంగా షెడ్యూల్ రూపొందించాలని వారు కోరారు. విద్యాశాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు లేకుండా అప్పటికప్పుడు రూపొందించి ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం వల్ల సత్ఫలితాలు రావనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహిస్తున్న సమావేశాలలో ఇలాంటి ప్రణాళికలపై చర్చించి షెడ్యూల్ ను ప్రకటించి అమలు చేయడం వల్ల విద్యాశాఖలో మెరుగైన ఫలితాలను సాధించవచ్చని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలలలో అడ్మిషన్లు నిర్వహించే కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ, అడ్మిషన్ల ప్రక్రియను చేపడుతున్నారని వారు తెలిపారు ఉపాధ్యాయులను ఏదో ఒక రకంగా ఒత్తిడికి గురి చేసే కార్యాచరణను విద్యాశాఖ అధికారులు విడనాడాలని వారు కోరారు. ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పకపోతే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని, ప్రభుత్వం ప్రకటించిన విద్యా ప్రణాళిక షెడ్యూల్ ను బహిష్కరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు జి.గోపీనాథ్, జె.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.మహబూబ్ బాషా, జి.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొంతంగిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రెండు పూరిల్లు దగ్ధం





**--లక్షల ఆస్తి అగ్నికి ఆహుతి**

**--ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశాలతో బాధితులకు సాయం అందించిన వెన్నా శివ**

**కాకినాడ జిల్లా మే 12(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం కొంతంగి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఎస్సీ పేటలో కుంచే వీర్రాజు,కుంచే ఆనందరావు,కుంచే శ్రీను,గుడ్ల వాసు కుటుంబాలు నివసిస్తున్న రెండు పూరిళ్లలో మంగళవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.స్థానికులు,కుటుంబ సభ్యులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్ని ంచినప్పటికీ మంటలు వేగంగా వ్యాపించి రెండు ఇళ్లను పూర్తిగా దగ్ధం చేశాయి.ప్రమాదంలో సుమారు రూ.4 లక్షల నగదు, బంగారు ఆభరణాలు,గృహోపకరణాలు అగ్నికి ఆహుత య్యాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.విషయం తెలుసు కున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వెంటనే స్పందించి,టీడీపీ సీనియర్ నేత,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొ రేషన్ బోర్డ్ డైరెక్టర్ వెన్నా శివతో పాటు మండల టీడీపీ అధ్యక్షులు బద్ది రామారావును ఘట నాస్థలికి పంపిం చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధిత కుటుం బాలకు బియ్యం,నూతన దుస్తులు,కూరగాయలు,నగదు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని,ఎమ్మెల్యే సత్యప్రభ నూతన గృహాల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,మాజీ ఎంపీటీసీ కంచిబోయిన శ్రీను,అంజాల రామకృష్ణ,బద్ది వెంకటరమణ,సర్నం అన్నపూర్ణ,సర్నం గోవిందు,సర్నం జయబాబు,నడిగట్ల ఏడుకొండలు,బద్ది లోవరాజు,రామకృష్ణ,పులుగు సత్తిబాబు,బర్ల ఎతిమాని తదితరులు పాల్గొన్నారు.

## కొప్పర్తి గ్రామపంచాయతీలో జలధార

**-- జలహారతి కార్యక్రమం**



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ మే 12** చింతకొమ్మదిన్నె మండలంలోని కొప్పర్తి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన సి కె దిన్నె ఎం పి డి ఓ ఏపీఓ కొప్పర్తి గ్రామపంచాయతీలో జలధార -- జలహారతి కార్యక్రమం కింద మంజూరైన ఫీడర్ కాలువల పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొప్పర్తి గ్రామపంచాయతీలో సుమారు 300 మంది కూలీలు పనిచేస్తున్నారని, ఇంకా కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. అలాగే కూలీలకు సగటు వేతనం 307/- రూపాయలకు తగ్గకుండా పనులు కల్పించాలని ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశించారు. కూలీలతో మాట్లాడుతూ ఉదయాన్నే పనులకు హాజరై, వారికి కేటాయించిన కొలతలను పూర్తి చేసి వెళ్లాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా మజ్జిగ మరియు మంచినీరు అందుబాటులో ఉంచుకుని ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రామానుజుల రెడ్డి పాల్గొన్నారు. ఎం పి డి ఓ సి.కె.దిన్నె ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది.

## ఘనంగా కోదండ రామాలయంలో హనుమ జయంతి ఉత్సవం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణంలో వెలసియున్న ప్రముఖ ప్రసిద్ధ దేవాలయం శ్రీ కోదండ రామాలయంలో హనుమ జయంతి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాధా చార్యులు వేద మంత్రోర్చనలతో స్వామి వారికి పంచామృత అభిషేకం , సింధూర తైలాభిషేకం నిర్వహించారు.వీటితోపాటు తమలపాకులు ,నిమ్మకాయలు , సింధూరంతో మన్యూసూక్త సహితంగా ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల స్వహస్తాలతో తమలపాకులు , నిమ్మకాయలు ,సింధూరంతో ప్రత్యేకమైన అభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి నైవేద్యం సమర్పించి , తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.

## రాపాక గ్రామంలో చెత్త సమస్యకు పరిష్కారం

**- తీవ్ర దుర్వాసనతో అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలు**

**- తక్షణమే స్పందించి సమస్యకు పరిష్కారం కల్పించిన కండాపు శ్రీనివాసరావు**



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్** :పొందూరు మండలం రాపాక గ్రామస్తులు రెండు సంవ త్సరాలుగా చెత్త సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. చెత్తాచెదా రాలు ఒకే చోట పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపించి గ్రామ ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఈ సమస్యను గ్రామ ప్రజలు టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు.దీనికి ఆయన వెంటనే స్పందించి గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్ , పంచాయతీ సెక్రటరీ లకు సమస్యను వివరించారు.దీనిపై స్పందించిన స్పెషల్ ఆఫీసర్ , పంచాయతీ సెక్రటరీ కలిసి సమస్యకు పరిష్కార మార్గం చూపించి చెత్త నిర్వహణపై తగిన చర్యలు చేపట్టారు. గ్రామ సమస్యలపై వెంటనే స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న కండాపు శ్రీనివాసరావు ని గ్రామ ప్రజలు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**దువ్వూరు,మే12 ( ప్రజా జ్యోతి)** దువ్వూరు మండలం పాత దువ్వూరు సమీపంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగ ణంలో నిర్వహించిన చెక్కభజన కార్య క్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పసల చిన్న వీరయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## కాకినాడ జిల్లా



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు కొత్తపేట లో ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎస్సై రామకృష్ణ. గొల్లప్రోలు ఎస్ఐ నౌడు రామకృష్ణ హను మంత్ జయంతి సందర్భంగా గొల్లప్రోలు కొత్తపేట లో ఆంజనే యస్వామి ని దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు హనుమంతుని విగ్రహానికి పుష్పమాలతో అలం కరిం చారు, హనుమాన్ చాలీసా పారా యణలు , సుప్రభాత సేవలతో ఆలయ పరి సరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. హనుమాన్ జయంతి సందర్భంగా గొల్లప్రోలులో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలో 'జైశ్రీరామ్ జై భజరంగబలి' అనే నినాదాలతో మారుమోగాయి. కాషాయ జండాలతో వీధులన్నీ కళకళలాడాయి . గొల్లప్రోలు వ్యాప్తంగా శాంతియుత వాతావరణం లో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో గొల్లప్రోలు ఎస్సై నౌడ్ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ,గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తజనులు పెద్ద ఎత్తున పాల్గొని హనుమంతుని కృపాకటక్షాలను పొందారు.

# బే ఆఫ్ బాపట్ల గా సూర్యలంకకు ప్రత్యేక గుర్తింపు

**రూ .97.52 కోట్లతో అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి పనులకు శ్రీకారం**

**సాహస క్రీడలు, బ్లూ ఫ్లాగ్ లక్ష్యంతో పర్యాటక హబ్‌గా సూర్యలంక**




**బాపట్ల మే 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద రూ.97.52 కోట్లతో చేపడుతున్న సమగ్ర అభివృద్ధి పనులకు మంగళవారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ భూమిపూజ చేశారు.సూర్యలంక బీచ్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వాసుదేవ, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సూర్యలంక బీచ్‌కు బే ఆఫ్ బాపట్ల పేరుతో ప్రత్యేక బ్రాండింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కుటుంబాలతో కలిసి వచ్చి ఆనందంగా గడిపేలా బీచ్‌ను అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్తులో బీచ్ ఫెస్టివల్స్, కార్నివల్స్ నిర్వహిస్తామని వెల్లడించారు.స్వదేశీ దర్శన్ నిధులతో వెల్‌కమ్ ఆర్చ్, సైకిల్ ట్రాక్‌తో కూడిన అప్రోచ్ రోడ్లు, స్ట్రీట్ లైటింగ్, వాక్‌వేలు, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, సోలార్ పవర్ సిస్టమ్, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ, ల్యాండ్‌స్కేపింగ్, సీటింగ్ ఏర్పాట్లు, వాటర్ స్పోర్ట్స్ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పనులను నాణ్యతతో పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.సమీక్ష అనంతరం బ్లూ వేవ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెట్ స్కీ, అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్‌ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. అనంతరం స్వయంగా జెట్ స్కీ రైడ్ చేసి పర్యాటకులను ఆకట్టుకున్నారు. సూర్యలంక ఇక కేవలం బీచ్ మాత్రమే కాకుండా అడ్వెంచర్ టూరిజం కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు.సూర్యలంక బీచ్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ కోసం చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. తెలంగాణకు సమీప ప్రాంతంగా ఉండటంతో బాపట్ల, చీరాల బీచ్‌లకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ఒకరోజు పర్యటనకు వచ్చే పర్యాటకులు రెండు మూడు రోజులు ఇక్కడే ఉండేలా అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. సినిమా షూటింగ్‌ల ద్వారా పర్యాటక రంగానికి మంచి ప్రచారం లభిస్తుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సూర్యలంకలో మరిన్ని సినిమా షూటింగ్‌లు జరిగేలా చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని, కొత్త టూరిజం పాలసీ ద్వారా పెట్టుబడిదారులకు రాయితీలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత 18 నెలల్లో రాష్ట్రానికి రూ.20 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు వచ్చినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ సూర్యలంక అభివృద్ధికి అవసరమైన భూసమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ సూర్యలంక అభివృద్ధి బాపట్ల జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ: సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులో నాణ్యతతో పూర్తి చేసేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సూర్యలంకను రాష్ట్రంలోనే ఆదర్శ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరిస్తోందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ: సూర్యలంకకు వచ్చే పర్యాటకుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బీచ్ ప్రాంతంలో భద్రతా పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. పర్యాటకులు సురక్షితంగా, ఆనందంగా సమయం గడిపేలా పోలీస్ శాఖ తరఫున అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియ, డిఎంహెచ్వో విజయలక్ష్మి, తాసిల్దార్ సలీమా, తదితర అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





గొల్లప్రోలు లో కిటకిట లాడిన ఆంజనేయస్వామి ఆలయాలు.

గొల్లప్రోలు ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకున్న టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు.

ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు.

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు హనుమాన్ జయంతి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. హనుమంతుని జన్మదినాన్ని పురస్కరించుకొని గొల్లప్రోలు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హనుమాన్ దేవాలయాలలను విద్యుత్ దీపాలు, పుష్ప మాలలతో దేవాలయాల్లో ఆంజనేయ స్వామి విగ్రహాలకు అర్చకులు ఆకు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా గొల్లప్రోలు టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు గొల్లప్రోలు హనుమాన్ అన్ని దేవాలయాలను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు సత్కరించారు. తదుపరి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ఆయన భోజనాలు వడ్డించి. ప్రజలతో ప్రసాదం స్వీకరించారు.. అనంతరం ఆలయాల వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భజన బృందంతో కలిసి స్వయంగా హనుమాన్ భక్తి గీతాలను పాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో, ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తామర గ్రామంలో ఇండ్ల జనగనన సర్వే.



ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న ఇండ్ల జనగణన కార్యక్రమం ప్రతిచోట జరుగుతుంది అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం తామర గ్రామంలో చేస్తున్న ఇండ్ల జనగణన సర్వేలో పర్యవేక్షణ అధికారి కే సింహాచలం మామిడి భాగ్యలక్ష్మి కె లోకేశ్వరరావు ధర్మాన ఆదిత్య సింహాచలం పల్లి రాఘవేంద్ర ఈ ఇండ్ల కన్నా సర్వేలో తనిఖీ చేసి తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఇండ్ల గణనా అనేది ఒక బృహత్తరమైన కార్యక్రమం కాబట్టి కీలకమైన అంశం కాబట్టే ప్రతి ఇంట్లో నివసిస్తున్న కుటుంబ సభ్యులను వివరాలు అడిగి ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని కే సింహాచలం సూచించారు.

## రాష్ట్ర ప్రజలందరిపైన హనుమాన్ ఆశీస్సులు ఉండాలి

- హనుమాన్ జయంతి వేడుకల్లో సతీ సమేతంగా పాల్గొన్న తమ్మినేని వాణీ సీతారాం
- ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు
- వేదమంత్రోర్చనలతో స్వామివారికి సింధూర తైలాభిషేకం, ప్రత్యేక పూజలు





**నరసన్నపేట , ప్రజాజ్యోతి న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా నరసన్న పేట మండలం మడపాం వద్ద ఉన్న ఆంజనేయ స్వామిని మాజీ స్పీకర్ , రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం,తన సతీమణి వాణీ తో కలిసి సతీసమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆమదాలవలస బ్రిడ్జి దిగువన ఉన్న ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వీరికి ఘన స్వాగతం పలికారు. పురోహితుల వేద మంత్రోర్చనలతో స్వామివారికి సింధూర తైలాభిషేకం ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవనసుతుడు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపైన ఎల్లవేళలా ఉండాలన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని వితరణ చేశారు.

## చాగలమర్రిలో శ్రీ పవన పుత్ర హనుమాన్ జయంతి వేడుకలు

**అల్పాహార దాతకు శాలువ కప్పి సత్కరించిన శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు......**



**చాగలమర్రి , మే12( ప్రజాజ్యోతి న్యూస్) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు సాయంత్రం పవన్ కుమార్ ఆధ్వర్యములో శ్రీ పవన పుత్ర హనుమాన్ కు విశేష పూజలు జరిపించారు.మహిళల లలిత విష్ణు సహస్రనామాలు పఠించారు.శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మండ్రు వినోద్ కుమార్ ఆధ్వర్యములో ఉభయదాతలు మదళ్ళపల్లె సత్యనారాయణ సతీమణి లక్ష్మీ తాయారమ్మ కుమారుడు నాగరాజు సతీమణి లక్ష్మీపావని గార్లకు శాలువ కప్పి సత్కరించారు.సాయంత్రం తోమండ్రు వంశీకృష్ణ కుటుంబసభ్యుల స్పాన్సర్ ఆధ్వర్యములో మజ్జిగ వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మండ్రు వినోద్ కుమార్ , ఉపాధ్యక్షులు కామిశెట్టి మధుసూదన్ రావు , బచ్చు సుగుణాకర్ , ఉప కోశాధికారి కామిశెట్టి సుబ్రమణ్యం , కార్యదర్శి బింగుమళ్ళ హరిక్రిష్ణ , ఉపకార్యదర్శులు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు , వదవాసి శివ సుబ్బ చక్రధర్ , కమిటీ సభ్యులు గంగిశెట్టి వాసుదేవయ్య , చాటకొండు దుర్గ ప్రసాద్ యాగంటి సుబ్రమణ్యం , కామిశెట్టి ప్రసాద్ , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరంలో వైభవంగా హనుమాన జయంతి వేడుకలు

--192 అడుగుల ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**కాకినాడ జిల్లా మే 12(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో వెలసిన 192 అడుగుల ప్రసిద్ధి గాంచిన ప్రసన్నాం జనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు హను మాన్ జయంతి మంగళవారం రావడంతో ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆల యానికి తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.పలువురు ప్రముఖులు ఆలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు.రుద్రాభిషేకం, తమలపాకుల పూజ, పుష్పాభిషేకం,అఖండ హారతి వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించామని పేర్కొన్నారు.ప్రజలందరూ స్వామివారి దర్శనం చేసుకుని వారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ తోట హరి,ఆలయ ప్రధాన అర్చకులు సూర్య కృష్ణ,కమిటీ సభ్యులు కేళంగి సత్యనారాయణ,ఎంవిఆర్ కృష్ణ,బస్సా రామాంజీ,రామిశెట్టి రమేష్,మద్రోతు రాంబాబు,తోట వినయ్,నీరుకొండ నాని,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిషోరి బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత,మంచి పోషకాహారం తీసుకోవాలి



బుట్టాయగూడెం మే12(ప్రజాజ్యోతి):- కిషోరి బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత,మంచి పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి యు వి పద్మావతి సూచించారు.బుట్టాయిగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బుట్టాయిగూడెం ఫోర్ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం కిషోరి వికాసం 5వ సెషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ యు వి పద్మావతి హాజరయ్యి కిషోరి బాలికలు వ్యక్తిగత,పాఠశాల, సమూహాలుగా ఎదుర్కొనే సవాళ్లు గురించి వివరించారు.ఏదైనా సమస్య వచ్చినప్పుడు తల్లిదండ్రులతో లేదా ఉపాధ్యాయులతో లేదా అంగన్వాడి కార్యకర్తకు గాని సూపర్వైజర్కు గాని తెలియజేయాలని అన్నారు.ఇంట్లో గాని సమాజంలో గాని స్కూల్స్ లో గాని బంధువుల నుంచి కానీ సమస్యలు వచ్చినప్పుడు పెద్దలకు గాని పోలీసులకు తెలియజేసినట్లయితే తప్పకుండా సమస్యకు పరిష్కారం ఉంటుందని అన్నారు.అలాగే సమస్యలు ఎదుర్కొనే కిషోరి బాలికలకు వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఝాన్సీ, కిషోరి బాలికలు,అంగన్వాడి కార్యకర్తలు,తల్లులు హాజరైనారు.

## మాదక ద్రవ్యములు వల్ల కలిగే నష్టాలపై అవగాహన




**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. మే 12.** పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో పాలకొల్లు టౌన్ యల్ అండ్ టి ఆవరణలో మంగళవారం. గంజాయి, నాటుసారా ఆల్కహాల్ మరియు డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యములు వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరరించటానికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం జిల్లా టీమ్ తో కలిసి మంగళవారం సంయుక్తంగా నిర్వహించారు. పాలకొల్లు ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ ఎస్ ఐ మహేష్, జిల్లా టీమ్ వివరించారు. పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు యువత, ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం ఘాట్‌లో అదుపు తప్పిన బస్సులు..తప్పిన పెను ప్రమాదంలి

**లోయలోకి దూసుకెళ్లి బస్సు బోల్తా.. ప్రయాణికులకు గాయాలు**

**మరెయిలింగ్‌ను ఢీకొట్టి నిలిచిన మరో బస్సులిదోర్నాల**

**నంద్యాల( శ్రీశైలం)ప్రజాజ్యోతి** మార్కాపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీశైలం నుంచిదోర్నాల వైపు వస్తోంది. ఘాట్‌రోడ్డులో ఎదురొచ్చిన వాహనాలకు సైడిచ్చే క్రమంలో రోడ్డు మార్జిన్ దిగిం ది.అప్పటికే అక్కడ వర్షపు జల్లులు పడుతుండటంతోపాటు వేగం కారణంగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఇనుప రిటైనింగ్ వాల్‌ను దాటి లోయలోకి దూసుకెళ్లింది.అందులో ఉన్న 30మంది భయాందోళనతో కేకలు వేశారు.అయితే,ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద చెట్లు ఉండడంతో వాటిని ఢీకొట్టి బస్సు నిలిచిపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.అదే సమయంలో ఆ బస్సు వెనుకవస్తున్న ఇంద్ర బస్సు కూడా వేగం అదుపు కాక రోడ్డు పక్కన ఉన్న రక్షణ ఇనుప కమ్మీలను ఢీకొట్టి నిలిచిపోయింది.అందులో ఉన్న 12 మంది భయాందోళనకు గురయ్యారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,